

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com

అక్షర

# రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | బుధవారం | 12.11.2025 | సంపుటి : 2 | సంచిక :278 | పేజీలు : 8 | వెల : 2/-

MEDCHAL-MALKAJGIRI | Wednesday | 12.11.2025 | volume : 2 | Issue : 278 | Pages : 8 | Cost : 2/-

**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575




## ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి

### సిసిటివి దృశ్యాల ఆధారంగా కారు గుర్తింపు

న్యూఢిల్లీ, నవంబర్ 11 : ఢిల్లీ నగరాన్ని కుదిపేసిన ఎర్రకోట పేలుడు ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన ఈ భయానక పేలుడులో తొలుత 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మొత్తం

- మిగతా 2 లో..



## ప్రతి ఒక్కర్ని వేటాడతాం: అమిత్ షా

ఢిల్లీ : ఢిల్లీ పేలుడు ఘటన వెనుక ఉన్న ప్రతి ఒక్కర్ని వేటాడాలని ఆదేశించినట్లు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఎర్రకోట సమీపంలో పేలుడు నేపథ్యంలో.. దేశ

- మిగతా 2 లో..

# పోలింగ్ ప్రశాంతం

## జూబ్లీహిల్స్‌లో 48.47 శాతం పోలింగ్ నమోదు



క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం

షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి

పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

02


## కాంగ్రెస్‌దే హవా

### అన్ని ఎగ్జిట్ పోల్స్‌లోనూ కాంగ్రెస్‌కే మొగ్గు



హైదరాబాద్,నవంబర్11: తెలుగు రాష్ట్రాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఈనెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో గెలుపెవరిదనేదానిపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఇలా ఉన్నాయి. వివిధ సర్వేల ఆధారంగా అక్కడ కాంగ్రెస్ గెలుపు ఖాయమని తేలిపోయింది. అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్

- మిగతా 2 లో..



## బాంబు దాడి నిందితులను వదలబోం

- భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక
- బాధాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి

06



## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి.. 12మంది మృతి

06

# బీహార్‌లో అత్యధికంగా 67.14 శాతం పోలింగ్

ప్రశాంతంగా పోలింగ్

ఓటేసిన దాదాపు 1.75 కోట్ల మంది మహిళలు

కృష్ణగంజ్‌లో అత్యధికంగా 76.2 శాతం పోలింగ్

బిహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్ ముగిసింది. చెదురుముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని ప్రకటించారు. 20 జిల్లాల పరిధిలోని 122 సీట్లకు మంగళవారం పోలింగ్ జరిగింది. ఈ విడతలో 3.7కోట్ల మంది ఓటర్లకు గాను.. పోలింగ్ సమయం ముగిసే సమయానికి అత్యధికంగా 67.14శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

02



## బీహార్‌లో ఎన్‌డిఏకే పట్టం

మరోమారు నితీశ్‌కు బీహారీల ఓటు

అన్ని ఎగ్జిట్ సర్వేల ఫలితాలు ఎన్‌డిఎకు అనుకూలం

పాట్నా,నవంబర్11 :దేశంలో అతి పెద్ద రాష్ట్రాల్లో ఒకటైన బీహర్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. దీంతో ఈ ఎన్నికల్లో రాష్ట్ర ఓటరు ఏ పార్టీకి పట్టం కడతాడంటూ దేశవ్యాప్తంగా

- మిగతా 2 లో..

# అందెశ్రీకి ఘన వీడ్కోలు

## పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్

హాజరైన పలువురు నేతలు..మంత్రులు.. కళకారులు

పోలీసుల గౌరవ వందనం

మధ్యఅంత్యక్రియలు పూర్తి

అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం

ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా


పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, నవంబర్ 11 : అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు

- మిగతా 2 లో..



## బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్

### సిట్ విచారణకు హాజరైన విజయ్ దేవరకొండ

హైదరాబాద్, నవంబర్ 11 : బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ కేసులో నటుడు విజయ్‌దేవరకొండ సీఐడీ సిట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో

- మిగతా 2 లో..

## వరదబాధితులకు 12.99 కోట్లు విడుదల

### ప్రభుత్వంఉత్తర్వులు

హైదరాబాద్,నవంబర్ 11: మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలసిందే. ఈ క్రమంలో

- మిగతా 2 లో..



## ఎన్‌కౌంటర్‌లో 6గురు మావోలు మృతి

### చత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్‌లో ఘటన

రాయపూర్,నవంబర్11 : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నేషనల్ పార్కు అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలిలో భారీగా ఆయుధసామగ్రిని భద్రతా బలగాలు

- మిగతా 2 లో..



# ఢిల్లీ పేలుడు ఘటనలో పన్నెండుకు చేరిన మృతుల సంఖ్య

(మొదటిపేజీ తరువాయి)

మరణాల సంఖ్య 12కు చేరింది. ప్రస్తుతం తీవ్ర గాయాలతో 17 మంది లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఎర్రకోటకు అతి సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం ఢిల్లీ ఉలిక్కిపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఇక నిందితుడికి సంబంధించిన వీడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారుకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ కారు నడుపుతోన్న వ్యక్తి డాక్టర్ ఉమర్ మహ్మద్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. గత రెండు రోజులుగా దేశవ్యాప్తంగా ఛేదిస్తోన్న ఉగ్ర కుట్రల్లో భాగంగా అరెస్టయిన వారిలోను వైద్యులు ఉండటం కలకలం సృష్టిస్తోంది. ఇప్పటివరకు మంత్రులు, అధికారులు దీనిని ఉగ్ర ఘటనగా పేర్కొన్నప్పటికీ.. చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. అయితే భయంతో ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడా..? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్న 8 మందిని అరెస్టు చేసినట్లు సోమవారం జమ్మూ కశ్మీర్ పోలీసులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీరిలో ముగ్గురు వైద్యులు అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ ఉన్నారు. వారిలోని మహిళా డాక్టర్ షాహిన్ సోమవారం లఖ్‌నవూలో అరెస్టు కాగా ఆమె కారు నుంచి ఏకే-47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు తెలిపారు. మరోపక్క గుజరాత్‌లో భారీ ఉగ్ర కుట్రకు ప్రయత్నించిన సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌తో పాటు మరో ఇద్దరు ఐసిస్ సానుభూతి పరులను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ కూడా ఒక డాక్టర్ కావడం గమనార్హం. ఈ పరిణామాల వేళ ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. తన సహచరుల అరెస్ట్, బాంబు తయారీలో వాడే పేలుడు పదార్థాల స్వాధీనంతో నిరాశ చెందిన అతడు ఈ పేలుడు పాల్పడి ఉండొచ్చన్న కోణాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. పేలుడుకు పాల్పడినట్టు అనుమానిస్తున్న డాక్టర్ ఉమర్ మహమ్మద్ కుటుంబ సభ్యులు సహా ఆరుగురిని జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఉమర్ తల్లి షమీనా భానో, సోదరులు ఆషిక్ అహ్మద్, జాహ్ అహ్మద్, అలాగే ప్లంబర్ అమీర్ రషీద్, ప్రభుత్వ ఉద్యోగి అమీర్ రషీద్ మీర్, బ్యాంకు సెక్యూరిటీ గార్డ్ తారీఖ్ మాలిక్ ఉన్నారు. పోలీసుల సమాచారం ప్రకారం ఫరీదాబాద్ ఆయుధాల కేసులో పరారీలో ఉన్న ఉమర్ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉండి, ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీల ద్వారా కారు కదలికలను పోలీసులు గుర్తించారు.

## ప్రతి ఒక్కర్ని వేటాడతాం: అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)

రాజధాని ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో భద్రతపై నేడు ఉన్నతాధికారులతో రెండు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. పేలుడు అనంతర పరిస్థితులను ఉన్నతాధికారులు ఈ సందర్భంగా కేంద్రమంత్రికి వివరించారు. "ఢిల్లీ కారు పేలుడుపై సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాను. ఈ ఘటన వెనుక ఉన్న ప్రతి నిందితుడిని వేటాడాలని వారికి ఆదేశించాను. ఈ పేలుడులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై దర్యాప్తు సంస్థలు ఉక్కుపాదం మోపుతాయి" అని సమావేశాల అనంతరం అమిత్ షా ట్వీట్ చేశారు. ఈ ఘటనపై అత్యున్నత దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాయని, సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నాయని అంతకుముందు చెప్పారు. ఈ క్రమంలోనే కేంద్ర హోం శాఖ ఈ పేలుడు కేసును జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.




## అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## వరదబాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం

(మొదటిపేజీ తరువాయి)



వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. ఓాగా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

## సిట్ విచారణకు హాజరైన విజయ్ దేవరకొండ

(మొదటిపేజీ తరువాయి)



విజయ్ దేవరకొండను గంటకుపైగా సిట్ అధికారులు ప్రశ్నించారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం, కమీషన్లపై ఆరా తీసినట్టు సమాచారం. విచారణ అనంతరం సీఐడీ కార్యాలయం వెనుకగేటు నుంచి విజయ్ దేవరకొండ వెళ్లిపోయారు. విచారణకు హాజరు కావాలని విజయ్ దేవరకొండతో పాటు నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా సీఐడీ సిట్ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

## బీహార్‌లో ముగిసిన రెండోదశ పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)



తొలి విడతలోనూ రికార్డు స్థాయిలో 65.9శాతం పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల చరిత్రలోనే ఈసారి అత్యధిక పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోం ది. దాదాపు 1.75 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు 67.14 శాతం పోలింగ్ నమోదు అయింది. కృష్ణగంజ్‌లో అత్యధికంగా 76.2 శాతం పోలింగ్ నమోదు అయింది. కతిహార్‌లో 75. 23 శాతం, పూర్ణిమలో 73.79 శాతం, సుపౌల్‌లో 70.69 శాతం, పూర్వీ చంపారణ్‌లో 69.31 శాతం పోలింగ్ నమోదు అయింది. కొన్ని ప్రాంతాల్లో అత్యల్ప పోలింగ్ శాతం నమోదు అయింది. నవాడలో 57.11 శాతం, రోహ్తాస్‌లో 60.69 శాతం, మధుబనిలో 61.79 శాతం, అర్వాల్‌లో 63.06 శాతం పోలింగ్ నమోదు అయింది. ఇక, ఎన్నికలు జరిగిన 122 స్థానాల్లో వివిధ ప్రధాన పార్టీల నేతలతో సహా 1,302 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 2000లో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 62.57శాతం నమోదు కాగా.. ఇప్పటి వరకు ఇదే గరిష్ఠం. లోక్‌సభ ఎన్నికల విషయానికొస్తే.. 1998 లో అత్యధికంగా 64.6శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి రికార్డు స్థాయి లో పోలింగ్ జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



## బీహార్‌లో ఎన్డీయేకే పట్టం

ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఎన్నికల్లో విజయవకాశాలు ఎన్డీయే కూటమికి ఉన్నాయంటూ పలు సర్వేలు స్పష్టం చేశాయి. మరి ఈ సర్వేల ఫలితాలు నిజమవుతాయా అనేది తెలియాలంటే.. నవంబర్ 14వ తేదీ వరకు ఆగాల్సి ఉంది. బీహర్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలకు రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో 67 శాతానికిపైగా ఓటింగ్ నమోదు అయినట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికల వేళ.. ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. దీంతో ఎన్డీయే కూటమి, మహాఘట్‌బంధన్ ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మరోవైపు బీహర్‌లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు సుడిగాలి పర్యటనలు నిర్వహించారు. అలాగే లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం ఆ రాష్ట్రంలో ఇటీవల యాత్ర చేపట్టారు. బిహార్‌లో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరు ముగియడతో ఎగ్జిట్ పోల్ అంచనాలు వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఆయా సర్వేలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెల్లడించాయి. వీటిలో ఎక్కువగా అధికార 'ఎన్డీయే'కు బిహారీలు మరోసారి పట్టం కట్టనున్నట్లు పేర్కొన్నాయి. అధికార పక్షానికి మెజార్టీ మార్కు 122 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు అంచనాకు వచ్చాయి. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అంతగా ప్రభావం చూపలేదని తెలిపాయి. బిహార్‌లో అధికార ఎన్డీయే 133-159 స్థానాల్లో విజయం సాధిస్తుందని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. మహాగఠ్‌బంధన్‌కు 75-101 సీట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సూరాజ్ పార్టీకి 0-5 స్థానాలు, ఇతరులు 2-8 స్థానాల్లో విజయం సాధించవచ్చని అంచనా వేసింది. దైనిక్ భాస్కర్ ఎన్డీయేకు 145-160 సీట్లు, మహాగఠ్‌బంధన్‌కు 73-91 సీట్లు రావచ్చని అంచనా వేసింది. ఎన్డీయేకు 147-167, విపక్షాలకు 70-90 స్థానాలు ఇతరులకు 2-8 స్థానాలు వస్తాయని మ్యాట్రిజ్ అంచనా వేసింది. పీపుల్స్ ఇన్‌సైట్ కూడా ఎన్డీయేకు 133-148, విపక్షాలకు 87-102 సీట్లు, ఇతరులకు 3-6 వస్తాయని పేర్కొంది. జన్‌సురాజ్ పార్టీకి మాత్రం 0-2 స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉందని తెలిపాయి. మొత్తంగా బీజేపీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమికి ప్రధాన ఎగ్జిట్ పోల్ సర్వేలు పట్టం కట్టాయి. ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకి రాబోతోందని తెలిపాయి. మెజారిటీకి 122 సీట్లు అవసరం కాగా, ఈ నాలుగు సర్వేల్లోనూ ఎన్డీయే దూసుకుపోయింది. జేవీసీ ఎగ్జిట్ పోల్ అంచనా ప్రకారం ఎన్డీయే 135 నుంచి 150 సీట్లు గెలుచుకుంటుంది. ఇండియా కూటమికి 83 నుంచి 103 సీట్లు వస్తాయి. డీవీసీ రీసెర్చ్ పోల్స్ సర్వే ప్రకారం ఎన్డీయే 137 నుంచి 152 సీట్లు గెలుచుకుంటుంది. మహాగఠ్‌బంధన్ 83 నుంచి 98 సీట్లు, జన్‌సురాజ్ 2 నుంచి 4, ఇతరులు 4 నుంచి 8 సీట్లు గెలుచుకుంటారని తెలిపింది. చాణక్య సర్వే ప్రకారం ఎన్డీయే 130 నుంచి 138 సీట్లు గెలుచు కుంటుంది. ఎంజీబీ 100 నుంచి 108, ఇతరులకు 3 నుంచి 5 సీట్లు వస్తాయి. టైమ్స్ నౌ సర్వే ప్రకారం ఎన్డీయే 129 సీట్లు గెలుచుకుంటుంది. ఎంజీబీ 86 సీట్లు, జేఎస్‌పీ 2 సీట్లు, ఇతరులు 3 సీట్లు దక్కిచుకుంటారు.

## జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్‌ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్‌లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్‌ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్లు హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్-లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్-లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్టు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌దే హవా

(మొదటిపేజీ తరువాయి)

ముందంజలో ఉండగా బిఆర్ఎస్ రెండోస్థానంలో ఉంది. ఇక బిజెపి అతి తక్కువ ఓట్ల శాతంతో మూడో స్థానంలో ఉంది. చాణక్య స్ట్రాటజీస్ కాంగ్రెస్‌కు 46శాతం, భారత రాష్ట్ర సమితికి 43 శాతం, బిజెపి 6 శాతం ఓట్లు వస్తాయని అంచనా వేసింది. హెచ్‌ఎంఆర్ సర్వే.. కాంగ్రెస్‌కు 48.3శాతం, భారత రాష్ట్ర సమితికి 43.18శాతం, భాజపాకు 5.84 శాతం ఓట్లు లభించే అవకాశముందని పేర్కొంది. స్మార్ట్ పోల్ సర్వే .. కాంగ్రెస్‌కు 48.2శాతం, భారత రాష్ట్ర సమితికి 42.1 శాతం, భాజపాకు 7.6 శాతం, ఇతరులకు 2.1శాతం ఓట్లు పోలయ్యే అవకాశముందని తెలిపింది. మొత్తంగా అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్ ఋూదక్యం కనిపించింది. దీంతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ నేతలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. భారత రాష్ట్ర సమితి తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భాజపా తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికను అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలు, ఓటర్లు ఇచ్చే తీర్పుపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి నెలకొంది.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)



స్వాధీనం చేసుకున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ వెల్లడించారు. నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం అందుకున్న బీజాపూర్, దంతెవాడ, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఆటోమేటిక్ ఆయుధాలు ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ తెలిపారు. ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టు కదలికలు ఉన్నట్లు తెలిసిందని, అదనపు బలగాలను అక్కడికి పంపుతున్నట్లు బస్తర్‌రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు గరియాబంద్ జిల్లాలో నాలుగు గంటలపాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల నుంచి మావోయిస్టులు తప్పించుకోగా.. పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

# నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ

**తిరుగులేని ఆధిక్యంతో కాంగ్రెస్ విజయం**

**క్షేత్రస్థాయిలో పరిస్థితులు గమనించాం**

**పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ధీమా**



హైదరాబాద్,నవంబర్ 11: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో...కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ తిరుగులేని ఆధిక్యంతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ జరిగిన తీరు, క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెబుతున్న సమాచారం మేరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై ఆయన స్పందించారు. చాలా ప్రశాంతంగా ఉప ఎన్నిక జరిగిందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇచ్చినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా అక్కడ ఉన్న తమ నాయకుల ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మహేశ్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలతోపాటు సీనియర్ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండటంతో.. తమ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. భారీ మెజారిటీతో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల బెదిరింపులు

**మహిళ అని కూడా చూడకుండా హేళన**

**ఓటమి భయంతోనే ఆగడాలకు దిగారన్న సునీత**

**హైదరాబాద్, నవంబర్ 11 :** జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతులు మాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు కూర్చుంటే వాళ్లను కూర్చోనివ్వ డం లేదని తెలిపారు. పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిర్యానీల్లో డబ్బులు పెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాకెట్లను చూసి కూడా పోలీసులు వదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా



పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులకు దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాలుగు గంటల సమయం ఉండగా.. దయచేసి ప్రజలంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని మాగంటి సునీత కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషులు వచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. నా భర్త మాగంటి గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశాడు.. కానీ ఇంత దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని సునీత అన్నారు. 13వ తేదీవరకు ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి.. 14వ తేదీ తర్వాత నేను గెలిచాక అందరి సంగతి చెబుతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

## రాజేంద్రనగర్‌లో మొయినుద్దీన్ అరెస్ట్

**విషప్రయోగంతో ప్రజలను మట్టుపెట్టాలని కుట్ర**

**భారీస్థాయిలో రేసిన్ విషం తయారు చేసినట్లు గుర్తింపు**

హైదరాబాద్,నవంబర్11: అరెస్టైన ఉగ్రవాది డాక్టర్ మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గుజరాత్ ఏటీఎస్ బృందం రాజేంద్రనగర్ ప్రాంతంలో సయ్యద్ మొయినుద్దీన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో కీలక సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, మొయినుద్దీన్ భారీ స్థాయిలో విషప్రయోగం చేసి చంపాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. అతను రెసిన్ అనే ప్రాణాంతక రసాయనాన్ని తయారు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషాన్ని దేవాలయాల నీటి ట్యాంకుల్లో, పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లో కలిపి పెద్ద ఎత్తున ప్రజలను చంపాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. మొయినుద్దీన్ నుంచి రెసిన్ తయారీలో ఉపయోగించే పలు రసాయన పదార్థాలను గుజరాత్ ఏటీఎస్ స్వాధీనం చేసుకుంది. మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి వచ్చిన హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ విషాన్ని తయారు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా లభించినట్టు అధికారులు తెలిపారు. సయ్యద్ మొయినుద్దీన్ చైనాలో ఓఃః÷ూ పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి, ఆన్‌లైన్ ట్రీట్‌మెంట్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నాడు. అతనితో పాటు గుజరాత్ ఏటీఎస్ నలుగురిని అరెస్ట్ చేసింది. మోయినుద్దీన్ నుండి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ప్రత్యేక బృందం విచారణ జరుపుతోంది.

## సునీత వ్యాఖ్యలు సత్యదూరం

**సానుభూతి పొందే ప్రయత్నం**

**తిప్పికొట్టిన మంత్రి పొన్నం**



హైదరాబాద్,నవంబర్11:జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 40.20 శాతం నమోదయ్యింది. తమను పోలింగ్ స్టేషన్ల దగ్గరకు రాకుండా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఈ క్రమంలో సునీత వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయ సానుభూతి ప్రకటనలు కురిపిస్తున్నారని అన్నారు. సునీత వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్లేనని అన్నారు పొన్నం. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు పొన్నం. ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేసే హక్కు ఉందని.. పోలింగ్ టైంలో స్థానికేతర నేతలు ఉంటే కేసు పెట్టాలని అన్నారు. అయితే.. ఉదయం పోలింగ్ కాస్త నెమ్మదిగా జరిగినా.. గంట గంటకి నెమ్మదిగా ఓటింగ్ శాతం పెరుగుతోంది. మధ్యాహ్నం వచ్చే వరకు పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి వరకు 40.20 శాతం పోలింగ్ నమోదయ్యింది. చివరి రెండు గంటల్లో సాయంత్రం 4 నుంచి 6 వరకు పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారుల అంచనా వేస్తున్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉండగా.. 58 మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జూబ్లీహిల్స్ లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు.



## తాగు నీటి సమస్యరాకుండా చర్యలు

**అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు**

**హైదరాబాద్, నవంబర్ 11 :** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ లో రానున్న రోజులలో త్రాగు నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ విభాగం పని తీరుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంజీర, సింగూరు, గోదావరి పనులపై సమీక్ష చేశారు. భూసేకరణ, పైప్ లైన్ల నిర్మాణం పై అధికారులతో చర్చించారు. ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ, రోడ్లు, భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ నిర్దేశిరచిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సహకరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హైదరాబాద్ వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఊఓఆం కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖఅఅఈ డాక్టర్ సి. సువర్ణ, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్లు, మిషన్ భగీరథ అధికారి కృపాకర్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఆస్పత్రిలో దారుణం

**చనిపోయిన మహిళ బంగారం మాయం**

**నిజామాబాద్, నవంబర్ 11 :** నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో దారుణం జరిగింది. మహిళ డెడ్ బాడీపై బంగారం మాయం చేసిన ఘటన కలకలం రేపింది. బంగారం కనిపించకుండా పోవడంతో చనిపోయిన ఆ వృద్ధురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. గంగవ్వ అనే పెద్దావిడ గుండె నొప్పి రావడంతో సోమవారం సాయంత్రం నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో ఆమెను చేర్పించారు. మంగళవారం ఉదయం 8 గంటలకు చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. ఆసుపత్రి సిబ్బంది బంగారం అపహరించారని పోలీసులకు బంధువులు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఎవరు ఆ బంగారం దొంగిలించారనే విషయం తెలియలేదు. వృద్ధురాలి ఒంటిపై ఉన్న 18 గ్రాముల బంగారం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో లొల్లిలొల్లి చేశారు. పోలీసులు ఆసుపత్రికి వచ్చి గంగవ్వ కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి అక్కడ నుంచి పంపించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ బంగారం మాయం చేసిందెవరో తేలేదాకా గంగవ్వ డెడ్ బాడీని అక్కడ నుంచి తీసుకెళ్లేది లేదని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు తెగేసి చెప్పారు. ఈ ఘటన నిజామాబాద్ టౌన్‌లో హాట్ టాపిక్ అయింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**రుచికరమైన భోజనం అందచేత**

**భూదాన్ పోచంపల్లి పాఠశాలను పరిశీలించిన కలెక్టర్**

యాదాద్రిభువనగిరి,నవంబర్11 :ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందని, పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కింద కూర్చొని భోజనం చేశారు. రోజు ఈ విధంగానే భోజనం పెడుతున్నారా, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో విద్యార్థుల గణిత సామర్థ్యాన్ని ఆయన పరిక్షించారు. ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్తత సాధించాలని, ఎక్కువ మార్కులు వచ్చిన 250 మంది విద్యార్థులకు సైకిల్ అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు టాయిలెట్స్, వాటర్ పైప్ లైన్ కనెక్షన్లు ఇవ్వాలని ఆర్‌డబ్ల్యూఎస్ ను ఆదేశించారు. పాఠశాలలో నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని దృష్టికి తీసుకురాగా పోలీసులు పెట్రోలింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జూలూరు పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, గతంలో 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని, లారీలు టార్పాలిన్ కవర్స్, గన్ని బ్యాగుల కొరత లేదన్నారు. ట్యాబ్ ఎంట్రీ చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో రూ.30 కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. ఆరుగాలం కష్టపడి రైతన్నలు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మవద్దని, చివరి గింజ వరకు ధాన్యనీ కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.



## ఢిల్లీ పేలుళ్ల ఘటనలో ఆందోళనకర విషయాలు

**ఉగ్రవాద కార్యకలాపాలకు నిధుల సేకరణ**

**పట్టుబడ్డ మహిళ డాక్టర్ షాహీన్ కీలక పాత్ర**

న్యూఢిల్లీ,నవంబర్ 11: ఢిల్లీ పేలుళ్ల ఘటన తీరుతెన్నులతో దర్యాప్తు సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విద్యావంతులు అతివాదంవైపు మొగ్గు చూపుతున్న వైనంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఫరీదాబాద్ ఉగ్రకుట్ర భగ్నం తరువాత ఢిల్లీ ఎర్రకోట సమీపంలో పేలుళ్లు సంభవించిన విషయం తెలిసిందే. ఇక ఫరీదాబాద్‌లో పలువురు ఉగ్రవాదుల అరెస్టు అనంతరం డా.ఉమర్ అప్రమత్తమై ఢిల్లీలో కారుతో ఆత్మాహుతి దాడికి దిగాడని పోలీసులు భావిస్తున్నారు. ఇక ఫరీదాబాద్ ఉదంతంలో పట్టుబడ్డ మహిళ డాక్టర్ షాహీన్.. ఉగ్రవాదులకు నిధుల సేకరణలో కీలకంగా వ్యవహరించినట్టు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఆమెను విచారిస్తున్నారు. డా.షాహీన్ సయీద్ యూపీ వాస్తవ్యురాలు. ఆత్మాహుతి దాడి చేసిన ఉగ్రవాది ఉమర్‌కు ఆమె తెలుసని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో కీలక నిందితుడిగా ఉన్న ముజమ్మిల్‌తో ఆమెకు సంబంధం ఉందని కూడా తెలుస్తోంది. భారత మహిళల్లో మతోన్మాదానాన్ని రెచ్చగొట్టేందుకు పాక్ ఉగ్ర సంస్థ జైషే మహమ్మద్ ప్రయత్నాలతో డా.షాహీన్ అతివాదంవైపు మళ్లినట్టు తెలుస్తోంది. ఇతర మహిళలను తమ కార్యకలాపాల్లో చేర్చుకునేందుకు కూడా ప్రయత్నించినట్టు సమాచారం. తమ ఉగ్ర కార్యకలాపాల కోసం నిందితులు దాదాపు రూ.45 లక్షలు సేకరించినట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ అంశంలో డా. షాహీన్ కీలకంగా వ్యవహరించింది. డాక్టర్‌గా తనకున్న నేపథ్యం, పరిచయాల మాటున ఆమె నిధుల సమీకరణకు సహకరించింది. సంక్షేమ కార్యక్రమాల మాటున ముజమ్మిల్, ఉమర్, షాహీన్ మధ్య వైద్య సీక్రెట్‌గా సమాచార మార్పిడి జరిగినట్టు తెలుస్తోంది. ఈ కార్యక్రమాల మాటునే వారు నగదు అక్రమ రవాణా కార్యకలాపాలను కప్పిపుచ్చారు. ఇక అల్ ఫలాలా నెట్వర్క్‌తో డా.షాహీన్‌కు ఉన్న సంబంధంపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు సంస్థలు దర్యాప్తును ముమ్మరం చేశాయి.



## నార్త్ ఈస్ట్ కనెక్ట్ ప్రోగ్రామ్

**ఐమాక్స్‌లో చిత్రాల ప్రదర్శన**

**స్పెషల్ కమిషనర్ ప్రియాంక**

హైదరాబాద్,నవంబర్11 : నార్త్ ఈస్ట్ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నెల 21,22 తేదీల్లో ఐమాక్స్ థియేటర్ లోని స్క్రీన్ 4, స్క్రీన్ 5 లలో పలు భాషల సినిమాలను ప్రదర్శించనున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 8 సినిమాలతో పాటు 4 తెలుగు సినిమాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఆయా సినిమాల దర్శకులు, ఇతర ప్రముఖులు ఈ ఉత్సవాల్లో పాల్గొననున్నారు. ఐమాక్స్ థియేటర్ ను మంగళవారం స్పెషల్ కమిషనర్ సందర్శించారు. సినిమాల ప్రదర్శనకు, ఆహ్వానితులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకి, థియేటర్ నిర్వాహకులకు సూచించారు. వివిధ వేదికలపై ఐటి, కల్చర్ ప్రోగ్రామ్‌ల తో పాటు సినిమాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఫిలం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో సినిమాలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, రాధా కిషన్, ఉప సంచాలకులు యాసా వెంకటేశ్వర్లు, థియేటర్ జనరల్ మేనేజర్ వెంకట ప్రసాద్, ప్రతినిధి రఘురామ్, జఈక్ష ప్రతినిధి సంజయ్, మాచిరాజు సాయి ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్యరాకుండా చర్యలు

**అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు**

హైదరాబాద్,నవంబర్11: ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ లో రానున్న రోజులలో త్రాగు నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ విభాగం పని తీరుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంజీర, సింగూరు, గోదావరి పనులపై సమీక్ష చేశారు. భూసేకరణ, పైప్ లైన్ల నిర్మాణం పై అధికారులతో చర్చించారు. ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ, రోడ్లు, భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ నిర్దేశిరచిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సహకరించుకోవాలని అన్నారు.

# దేశ ప్రజలారా పారాహుషార్ !



**ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు మరోమారు భారత్‌కు సవాల్ విసిరారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న గంటల్లోనే ఎర్రకోట వద్ద మారణహోమం సృష్టించారు.ఈ ఘటన జాతి యావత్తునూ ఉలిక్కిపడేలా చేసింది.**

పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇలాంటిది ఏదో ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదుల తో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడు తున్నారు. ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి గురించి ప్రజలు తెలుసుకోవాలి. సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండండింది. ముఖ్యంగా ఎక్కడ ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండాలి. ఈ క్రమంలో ప్రజలు ఇకనుంచి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే.

ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ఎందుకంటే డాక్టర్లంటే ప్రాణాలు కాపాడాల్సిన వృత్తిలో ఉన్నవారు. వారే మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థల వేటలో తెలియనుంది. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇది పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం అని గుర్తించాలి. ఈ దేశం గడ్డపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు దేశం ఏమయిన ఆఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఢిల్లీ ఎర్రకోట ఘటన సాయంత్రం దాదాపు 7 గంటల ప్రాంతంలో సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందిన 10 నిమిషాల్లోనే దిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

వాస్తవాల ను ప్రజల ముందు ఉంచుతాం అని కేంద్రహోంమంత్రి అమిత్ షా తెలిపారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. ఇప్పడు ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఇకపోతే దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడుతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. పేలుడు ధాటికి పలువురి శరీర భాగాలు ఛిద్రమై..రోడ్డు, వాహనాలపై చెల్లాచెదురుగా పడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడిం చారు. పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు చెప్పారు. అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న మెట్రో స్టేషన్‌లోని దుకాణాల అద్దాలూ కూడా పగిలిపోయాయంటే ఎంతటి పేలుడు పదార్థాలు వాడోరో అర్థం చేసుకోవాలి. ఆ సమయంలో అందరూ ప్రాణభయంతో హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు.భవనాలు కంపించేంత స్థాయిలో పేలుడు తీవ్రత ఉందని ఓ దుకాణదారు తెలిపాడు. తాను నిలబడిన దుకాణం వణికిపోయింది. కిలోమీటరు దూరం నుంచే పేలుడు తీవ్రత గుర్తించారు. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం. భారతీయులంతా అప్రమత్తంగా లేకుంటే భారీ ప్రాణ నష్టాలను చవిచూస్తామని గుర్తించి ముందుకు సాగాలి.

# నక్కలగండి పూర్తికాక తీవ్ర ఇబ్బందులు

- సాగర్ తలాపున ఉన్నా నీటి గోస తప్పడం లేదు
- నక్కలగండి నిర్వాసితులతో కవిత సమావేశం



**నల్గొండ, నవంబర్ 11 :** నాగార్జున సాగర్ ప్రాజెక్టు తల మీద ఉన్నా నల్గొండ జిల్లాలోని కొన్ని మండలాలకు ఇప్పటికీ నీరు అందడంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని నక్కలగండి ప్రాజెక్టు సందర్శించి నిర్వాసితులతో మాట్లాడారు. కేసీఆర్ గత ఉప ఎన్నికల ముందు నెల్లికల్ లిఫ్ట్ పనులు ప్రారంభించినా అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ఏడాదిలో పూర్తి చేస్తామని లేకుంటే రాజీనామా చేస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల్లికల్ లిఫ్ట్ ప్రాజెక్ట్ ను పూర్తి చేయకపోవడం దారుణమని చెప్పారు. పత్తి రైతులు గత ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్ముకున్నారని.. పత్తి రైతుల కోసం సీసీఐ నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో అధికంగా ఉన్న పత్తి రైతుల కష్టాలు జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి పక్ష పార్టీ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మునిగిపోయారు తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఆధారంగా నక్కల గండి ప్రాజెక్ట్ కట్టాలని నిర్ణయించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 545 కోట్లతో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటికీ తెలంగాణ ఉద్యమం సాగుతుండటంతో పనులు జరగలేదు. తెలంగాణ వచ్చే వరకు కూడా ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగాయి. తెలంగాణ వచ్చాక 8 కిలోమీటర్ల వరకు టన్నెల్ తవ్వే ప్రయత్నం జరిగింది. కానీ సాంకేతిక కారణాలతో ప్రాజెక్ట్ పనులను ఆపాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సాంకేతిక లోపాలను పట్టించుకోలేదు. దాంతో పెద్ద ప్రమాదం జరిగి 8 మంది చనిపోయారు. ఇప్పటికి నక్కల గండి సహా మరో రెండు తాండాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. మొథ్యా తాండా ప్రజల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. అసలు ఈ ప్రభుత్వం ఎస్ఎల్ బీసీని ఎప్పుడు పూర్తి చేస్తుందో చెప్పాలి’ అని కవిత డిమాండ్ చేశారు.

# ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తం

- విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ అమలు
- ప్రధాన నగరాల్లో నిఘా కట్టుదిట్టం

**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** దేశ రాజధాని ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తమైంది. ఈ మేరకు దేశంలో హైఅలర్ట్ ప్రకటించింది. ఢిల్లీ సహా ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్, బీహార్ సహా పలు రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించింది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, జైపూర్ వంటి ప్రధాన నగరాల్లో భద్రతా దళాలు నిఘాను పెంచాయి. అంతేకాదు దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మూడు రోజులపాటూ విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ కొనసాగనుంది. ప్రతి ఒక్క ప్రయాణికుడినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్ పార్కింగ్‌పైనా దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం ఆదేశాలతో అన్ని రాష్ట్రాల్లోని అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్ట్స్ మాత్రమే కాకుండా బస్టాండ్స్, ప్రభుత్వ కార్యాలయాలూ, రద్దీ ప్రదేశాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు దేశ సరిహద్దుల్లోనూ హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశరాజధాని ఢిల్లీలో హై అలర్ట్ కొనసాగుతోంది. చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ దగ్గర ఉన్న సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 9 మంది దుర్మరణం పాలవ్వగా, 20 మందికి గాయాలయ్యాయి. ఈ దుర్ఘటనతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ స్టేషన్లు, ఎయిర్‌పోర్ట్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన మార్కెట్లలో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు తాజా ఘటనతో లాల్ ఖిలా మెట్రో స్టేషన్ ను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. భద్రతా కారణాల దృష్ట్యా లాల్ ఖిలా మెట్రో స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. మరోవైపు దాడి ఘటనపై ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్, ఎన్‌సీజీ, ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మెట్రో స్టేషన్ సమీపంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నారు.



# నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం..

## ముగ్గురి మృతి

**నెల్లూరు:** నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. చేపల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి.. మినీ వ్యాను, 3 బైక్‌లతో పాటు ఓ చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. నెల్లూరులోని ఎన్టీఆర్ నగర్ వద్ద జాతీయ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చెన్నై నుంచి విజయవాడవైపు వెళ్తున్న కంటైనర్ లారీ నియంత్రణ కోల్పోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతులను నజీమ్ మొహిద్దీన్ (67), షేక్ ముజాహిద్ అలీ (36), వి. సురేశ్ (36) గా గుర్తించారు. వీళ్లంతా నెల్లూరు రూరల్‌లోని సిరి గార్డెన్‌కు చెందినవారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు రహదారిపై వాహనాలను తొలగించి.. రాకపోకలను పునరుద్ధరించారు. జిల్లా ఎస్పీ అజిత్ సంఘటన స్థలిని పరిశీలించారు. లారీ ముందు భాగం చెట్టుకు తగలడంతో నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంపై మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

# పుతిన్ భారత పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు



**రష్యా :** రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ డిసెంబరులో భారత్‌లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనకు సంబంధించి క్రెమ్లిన్ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ దేశ ప్రభుత్వ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించాలని నిర్ణయిం చుకున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన సన్నాహాలు వేగంగా పూర్తిచేస్తున్నట్లు వెల్లడించారు. పుతిన్ పర్యటన నేపథ్యంలో రెండు దేశాల మధ్య కార్మికుల మార్పిడి ఒప్పందం జరగనున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. దీని గురించి ప్రశ్నించగా.. కుదుర్చుకోవాలనుకున్న ఒప్పందాల గురించి త్వరలోనే వెల్లడిస్తామన్నారు. విస్తరిస్తున్న రష్యా ఆర్థికవ్యవస్థకు భవన నిర్మాణం, జౌళి, ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో నిపుణుల కొరత ఏర్పడింది. ఈ క్రమంలో 70వేల మందికి పైగా భారతీయ కార్మికులు, నిపుణులకు రష్యాలో ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. ఈ మేరకు రెండు దేశాల మధ్య ఒప్పందం కుదరనున్నట్లు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. 2021 తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ప్రధాని మోదీ, పుతిన్‌లు గత ఏడాది రెండుసార్లు భేటీ అయ్యారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. అక్టోబర్‌లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా రష్యాలోని కజన్‌లో మరోసారి వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్–మోదీలు భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- రుచికరమైన భోజనం అందచేత
- భూదాన్ పోచంపల్లి పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి, నవంబర్ 11 :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందని, పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కింద కూర్చొని భోజనం చేశారు. రోజు ఈ విధంగానే భోజనం పెడుతున్నారా, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో విద్యార్థుల గణిత సామర్థ్యాన్ని ఆయన పరిక్షించారు. ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఎక్కువ మార్కులు వచ్చిన 250 మంది విద్యార్థులకు సైకిల్ అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు టాయిలెట్స్, వాటర్ పైప్ లైన్ కనెక్షన్లు ఇవ్వాలని ఆర్‌డబ్ల్యూఎస్ ను ఆదేశించారు. పాఠశాలలో నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని దృష్టికి తీసుకురాగా పోలీసులు పెట్రోలింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జూలూరు పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, గతంలో 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని, లారీలు టార్పాలిన్ కవర్స్, గన్ని బ్యాగుల కొరత లేదన్నారు. ట్యాబ్ ఎంట్రీ చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో రూ.30 కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. ఆరుగాలం కష్టపడి రైతన్నలు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మవద్దని, చివరి గింజ వరకు ధాన్యనీ కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో మొయినుద్దీన్ అరెస్ట్

- విషప్రయోగంతో ప్రజలను మట్టుపెట్టాలని కుట్ర
- భారీస్థాయిలో రేసిన్ విషం తయారు చేసినట్లు గుర్తింపు

**హైదరాబాద్, నవంబర్ 11 :** అరెస్టైన ఉగ్రవాది డాక్టర్ మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గుజరాత్ ఏటీఎస్ బృందం రాజేంద్రనగర్ ప్రాంతంలో సయ్యద్ మొయినుద్దీన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో కీలక సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, మొయినుద్దీన్ భారీ స్థాయిలో విషప్రయోగం చేసి చంపాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. అతను రెసిన్ అనే ప్రాణాంతక రసాయనాన్ని తయారు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషాన్ని దేవాలయాల నీటి ట్యాంకుల్లో, పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లో కలిపి పెద్ద ఎత్తున ప్రజలను చంపాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. మొయినుద్దీన్ నుంచి రెసిన్ తయారీలో ఉపయోగించే పలు రసాయన పదార్థాలను గుజరాత్ ఏటీఎస్ స్వాధీనం చేసుకుంది. మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి వచ్చిన హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ విషాన్ని తయారు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా లభించినట్టు అధికారులు తెలిపారు. సయ్యద్ మొయినుద్దీన్ చైనాలో ఓ::÷ూ పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి, ఆన్‌లైన్ ట్రీట్‌మెంట్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నాడు. అతనితో పాటు గుజరాత్ ఏటీఎస్ నలుగురిని అరెస్ట్ చేసింది. మోయినుద్దీన్ నుండి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ప్రత్యేక బృందం విచారణ జరుపుతోంది.

# సందర్శకులకు ఎర్రకోట మూసివేత

## వెల్లడించిన ఆర్కియాలజీ శాఖ

**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎర్రకోట సమీపంలో సోమవారం రాత్రి ఏడు గంటలకు కారు పేలుడు ఘటన నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేశారు. రాబోయే మూడు రోజుల పాటు సందర్శకులకు ఎర్రకోట బంద్ ఉంటుందని అధికారులు చెప్పారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా దీనిపై ప్రకటన చేసింది. కారు బాంబు పేలుడు జరిగిన ప్రదేశంలో ప్రస్తుతం ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. అయితే ప్రజలు భారీ స్థాయిలో గుమ్మికూడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రకటించింది. కారు పేలుడుకు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు లింకు ఉన్నట్లు ప్రాథమిక విచారణ ద్వారా వెల్లడవుతున్నది. పేలడు కోసం డిటోనేటర్లు వాడినట్లు అనుమానిస్తున్నారు. అమోనియం నైట్రేట్ రసాయనం వాడి ఉంటారని భావిస్తున్నారు. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ మహమ్మద్ పేలుడుకు ముందు తన కారును ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో సుమారు మూడు గంటల పాటు పార్కింగ్ చేశాడు. పేలుడు విచారణ చేపడుతున్న పోలీసులు.. పుల్వామాలో ఉన్న ఉమర్ ఫ్యామిలీని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో లింకున్న నలుగుర్ని ఇప్పటి వరకు అరెస్టు చేశారు. రెడ్‌ఫోర్ట్ మెట్రో స్టేషన్‌ను కూడా మూసివేశారు.

# క్షతగాత్రులకు ఢిల్లీ సిఎం రేఖాగుప్తా పరామర్శ

## మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** ఢిల్లీ పేలుళ్ల ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి ముఖ్యమంత్రి రేఖాగుప్తా రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఎర్ర కోట సమీపంలోని జరిగిన పేలుళ్ల ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు క్షతగాత్రులయ్యారు. ఈ ప్రమాదంలో శాశ్వత వైకల్యం పొందిన బాధితులకు ముఖ్యమంత్రి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి రూ.2 లక్షల సాయం అందిస్తామని చెప్పారు. క్షతగాత్రులకు పూర్తి నాణ్యతాయుతైన వైద్య చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు. పేలుడులో గాయపడి లోక్‌నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను రేఖాగుప్తా మంగళవారం పరామర్శించారు. వారికి అన్నివిధాలా అండగా ఉంటామని తెలిపారు. దీనికి ముందు ఢిల్లీ ఘటనపై సామాజిక మాధ్యమం ’ఎక్స్’లో సీఎం ఆవేదన వ్యక్తం చేసారు. ’ఈ దురదృష్టకర ఘటనతో ఢిల్లీ సిటీ మొత్తం షాక్‌కు గురయింది. ఈ కష్టకాలంలో తమ సొంతవారిని కోల్పోయిన కుటుంబా లు, క్షతగాత్రులకు సంతాపం తెలియజేస్తున్నాను. వారికి అండగా నిలుస్తాం’ అని సీఎం ట్వీట్ చేశారు.

## సిఐటియు మండల కన్వీనర్‌గా వశపొంగు వీరన్న

### సభ్యులుగా 27 మంది ఏకగ్రీవంగా ఎన్నిక




**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** కార్మికుల హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్లపల్లి మోహన్ రావు అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని గజ్జల వెంకటయ్య భవనంలో నిర్వహించిన సిఐటియు ఎనిమిదో మండలం మహాసభకు మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి కార్మికులకు అన్యాయం చేసిందని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ఇన్సూ రెన్స్, టెలికాం రంగాలను ప్రైవేటుపరం చేస్తుందని ఆరోపించారు. బ్యాంకుల్లో సైతం ప్రైవేట్ పెట్టుబడుదా రులను పెద్ద ఎత్తున ఆహ్వానించడం సిగ్గుచేటని ఆయన విమ ర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అవలంబిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ మాత్రమే పోరాడు తుందన్నారు. మహాసభలో 10 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం సిఐటీయు నూతన మండల కన్వీనర్ గా వశపొంగు వీరన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. సభ్యులుగా పద్మ, సారిక, శ్వేత, జయమ్మ, మంజుల ఎస్.కె పాషా, బషీర్ ఉప్పలయ్య, సంగయ్య, పద్మ, ఉపేంద్ర, ఉప్పమ్మ, మల్సూరు అంజయ్య, ఉపేందర్, ఆంజనే యులు, నాగేంద్ర, లత, సైదమ్మ, మౌనిక, సరస్వతి, శాంతమ్మ, అశోక్, ఉపేందర్ లింగయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దిన్, మండల ఇంచార్జి జిల్లా ఉపేందర్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దు

- మద్దులపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి
- ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంటను దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించాలని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని జూపెడ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర 2389 రూపాయలు, కామన్ గ్రేడ్ కి 2369 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించి కొనుగోళ్లు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం వరికి బోనస్ కూడా అందిస్తున్నందున రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్, మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారాంరెడ్డి, ఏపిఎం కలకోట సంపత్ కుమార్, గ్రామ పెద్దలు లక్ష్మారెడ్డి, శ్రీనివాస రెడ్డి, నరేష్, విష్ణు, ఐకెపి సిబ్బంది వసంత, తదితరులు పాల్గొన్నారు.



## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. మొదటి అంతస్తు ఆవరణలో నీరు నిల్వకుండా చేపడుతున్న పనులు పరిశీలించారు. భద్రతాపరంగా ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి :ఎస్సై



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. మండల కేంద్రంలోని పలు దుకాణాల యజమానులతో స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ప్రతి దుకాణదారుడు తమ దుకాణాల్లో, ఆవరణలో సిసి కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం నోటీసులు జారీ చేశారు.

## పత్తి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు పత్తి అమ్ముకునేలా చర్యలు తీసుకున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుకు అధికార యంత్రాంగం ద్వారా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం ఆయన పర్యటించి పలు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. జిఆర్ఆర్ జిన్నింగ్ మిల్స్, పొన్నేకల్లులోని సీసీఐ కేంద్రాన్ని సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియ, ట్యాబ్ ఎంట్రీ, గేట్ ఎంట్రీ పాస్, పంట నమోదులను పరిశీలించారు. పత్తిని తేమ యంత్రంతో పరిశీలిస్తున్న తేమశాతంను గమనించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చలి మంచు దృష్ట్యా తేమశాతంలో వెసులుబాటు ఇవ్వాలని, అకాల వర్షాలకి పత్తి పంట దెబ్బతిన్నందున గిట్టుబాటు ధర కల్పించాలని, కొనుగోలు సమయం సాయంత్రం వరకు పెంచాలని, తెచ్చిన పంటను అదేరోజు కొనుగోలు చేయాలని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ అధికారులను కొనుగోలులో రైతులకు అన్యాయం జరగకుం డా అధికారులు బాధ్యతగా వ్యవహరించి, ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పత్తి పంట తీసుకు వచ్చిన రైతులకు కనీస మద్దతు ధరను చెల్లించడం జరుగుతుందని, అలాగే రైతులు తేమశాతం 12 ఉండే విధంగా చూసుకోవాలన్నారు. జిన్నింగ్ మిల్స్ కొను గోలు కేంద్రాలకు రైతులు తీసువచ్చిన పత్తిని అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి తేమ శాతం పేరుతో కొనుగోలు ఆలస్యం చేయకుండా ఆదే రోజు కొనుగోలు అయ్యేలా చూడాలని కోరారు. నవంబర్ నెలలో అధికంగా పత్తి పంట కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని తెలిపారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా అయ్యేలా చర్యలు చేపట్టాలని, ప్రతి సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద రైతులు సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా హెల్ప్ సెల్ప్ డెస్క్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు వీరాంజనేయులు, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ కేంద్రంగానే సైబర్ మోసాలు

- సి.ఈ.ఐ.ఆర్ ద్వారా 2340 మొబైల్ ఫోన్స్ రికవరీ
- 20 లక్షల విలువైన 102 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత
- సూర్యాపేట ఎస్పీ కె.నరసింహా





**సూర్యాపేట, రాజముద్ర న్యూస్ :** మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 102 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం 7వ దఫా మొబైల్ మేళా నిర్వహించి రికవరీ చేసిన మొబైల్స్ ను బాధితులకు అందించామన్నారు . ఈ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 2340 మొబైల్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిన దాన్ని తెలిపారు .20 లక్షల విలువైన 102 మొబైల్స్ బాధితులకు అందించామన్నారు దీనికోసం జిల్లా పోలీసు చాలా కృషి చేసినది, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సైబర్ వారియర్స్ నిరంతర శ్రమ ఫలితంగానే ఈ 102 మొబైల్ బాధితులు అందించగలిగాము అన్నారు. వీటిని వివిధ రాష్ట్రాల నుంచి తెప్పించాము అని తెలిపారు. మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరీకి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. అన్నారు మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతు న్నారు. సైబర్ మోసానికి గురై ఆర్థికంగా నష్టపోతున్నారు. పోయిన మొబైల్స్ ను గుర్తించడానికి సి ఇ ఐ ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, తెలిపారు ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరిగినది ఎస్పీ వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలిం చబడిన వెంటనే సెయిర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు..పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉ పయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభం దిత బాధితులు జిల్లా ఎస్పీ , పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సి ఇ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డి సి ఆర్ బి డిఎస్పీ రవి, స్పెషల్స్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఐటి కోర్ ఆర్ ఎస్ ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : పిడిఎస్‌యు




**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** సొంత భవనం, మౌళిక వసతులు లేని కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలకి తక్షన్ సొంత భవనం నిర్మించి, మౌళిక సదుపాయాలను కల్పించాల ని పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పిడిఎస్ యు జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకి సొంత భవనం, మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న కళాశాల సమస్యలు పరిష్కరించడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. విద్యారంగ సమస్యల మీద రాష్ట ముఖ్యమంతి దృష్టి పెట్టకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ల 10వేల 300 కోట్లు పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. రియంబర్స్మెంట్ అడిగితే విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరింపులకు దిగడం సబబు కాదన్నారు. దీనికి తోడు గురుకులాలలో ఫుడ్ పాయి-ంజన్ అవుతున్న ఆర్సిఓలు, జిల్లా అధికారులు పర్యవేక్షణ లేక విద్యార్థులు నానా అగచాట్లు పడుతున్నారన్నారు. విద్యార్థులకు సన్నబియ్యం పెడుతున్నామని చెప్తున్న రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి పంపిస్తే, వాటిని తిన్న విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కి గురవుతున్నారని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు మండల అధ్యక్ష కార్యదర్శులు మణికంఠ, గోపి, నాయకులు విజయ్ మహేష్, అశోక్, ప్రవీణ్, తరుణ్, స్వాతిక, రాజేశ్వరి, సారిక, తదితరలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లోఒక్కరికి జైలు శిక్ష




**సూర్యాపేట, రాజముద్ర న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురిలో ఒక్కరికి (01) రెండు రోజుల జైలు శిక్ష, జరిమానా మరో ముగ్గురికి జరిమానా సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నలుగురు పట్టుబడినట్లు తెలిపారు. వారిని కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి (01) రెండు రోజుల జైలు శిక్ష .1000 జరిమానా, మరో ముగ్గురికి 3,000 జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి పి.వి రమణ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ, ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు... పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



## విస్తృత వాహన తనిఖీలు

### పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్

**వాజేడు, రాజముద్ర న్యూస్:** ఛత్తీస్గఢ్-బీజాపూర్ సరిహద్దులో ఎన్కౌంటర్ జరిగిన నేపథ్యంలో ములుగు జిల్లా పోలీసులు అలర్ట్ అయ్యారు. ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు ముందస్తు, పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్, సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి మంగళవారం 163 చంద్రుపట్ల ఎక్స్ రోడ్ జాతీయ రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా చతీస్గడ్ రాష్ట్రం నుండి తెలంగాణకు వచ్చి వెళ్లే వాహనలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేసి, వాహనదారుల వద్ద ఉన్న బ్యాగులను పరిశీలించి, వాహనదారులు అన్ని అర్హత ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. అనుమానిత వ్యక్తుల వద్ద సరైన ఆధారాలు సేకరించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సురేందర్ రెడ్డికి కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** కూసుమంచి మండల కేంద్రానికి చెందిన గుండా సురేందర్ రెడ్డికి కాకతీయ యూనివర్సిటీ వృక్షశాస్త్రంలో గౌరవ డాక్టరేట్ ప్రకటిం చింది. సురేందర్ రెడ్డి భద్రాద్రి కొత్తగూ డెం జిల్లాలోని ఎత్నోమెడిసినల్ ప్లాంట్లపై ఇన్వివో ,ఇన్విట్రో అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ ప్రదానం చేసింది. సురేందర్ రెడ్డి ప్రస్తుతం మహబూ బబాద్ జిల్లా మరిపెడ బంగ్లా లోని ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాప కులుగా పనిచేస్తున్నారు. సురేందర్ రెడ్డి ప్రాథమిక, ఉన్నత విద్య కూసుమంచి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో కొనసాగిం చారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన కూడా అద్భుతాలు సృష్టించవచ్చు అని నిరూపించారు. క్రమశిక్షణ, పట్టుదలలతో చదివితే ఉన్నత స్థానాలకు చేరవచ్చునని సురేందర్ రెడ్డి తెలిపారు. డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా జెల్ల మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, రాజముద్ర న్యూస్:** కుత్బుల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జెకె. శేఖర్ యాదవ్ తమ్ముడు కంటెస్టెంట్ కార్పొరేటర్ జెల్ల మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు జగద్గిరిగుట్ట లో సోమవారం సాయంత్రం బిజెపి కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కూకట్ పల్లి ఈనాడు పత్రిక విలేఖరి ముత్యాల నరసింహ, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రాజముద్ర తెలుగు దినపత్రిక విలేఖరి పరమేశ్ సాగర్ హాజరై జెల్ల మహేష్ యాదవ్ ని సాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 126 డివిజన్ బిజెపి వైస్ ప్రెసిడెంట్ గండి రాజు యాదవ్ మాట్లాడుతూ.. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకుంటూ నిండు నూరేళ్లు ప్రజలతో మమేకమై సంతోషంగా ఉండాలని, ఈసారి వచ్చే ఎలక్షన్లో 126 డివిజన్ తరఫునుంచి బిజెపి కార్పొరేటర్ గా గెలిచి ఇదే బిజెపి ఆఫీస్ లో సంబరాలు జరుపుకోవాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో గండి రాజు యాదవ్, ఎర్రగొల్ల నాగరాజు యాదవ్, లక్ష్మణ్ కార్తిక్ యాదవ్, యాదగిరి యాదవ్, కుమార్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, భాను తదితరులు పాల్గొన్నారు.



## అబుల్ కలాం సేవలు మరువలేనివి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, నవంబర్ 11:** దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. దేశంలో ఆధునిక విద్యావ్యవస్థకు పునాదివేసి, విద్యా రంగానికి దిశానిర్దేశం చేసిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలోనే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఇట్స్) వంటి ప్రాముఖ్యమైన విద్యాసంస్థలు ఆవిర్భవించాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మైనారిటీ సంక్షేమ అధికారి, డీఆర్ఓ బి. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.




# బాంబు దాడి నిందితులను వదలబోం

- భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక
- బాధాతప్ప హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# నిందితులను కఠినంగా శిక్షిస్తాం

- దర్యాప్తు సంస్థలు వేగంగా పని చేస్తున్నాయి
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి




**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** ఢిల్లీలోని ఎర్రకోట కారు పేలుడు ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. పేలుడు ఘటనపై భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్ర విచారణ చేస్తున్నాయని, నిందితులను కఠినంగా శిక్షిస్తాం అని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. ఈ చర్యను శాంతికి భంగం కలిగించే పిరికి ప్రయత్నంగా పేర్కొన్నారు. ఢిల్లీలో మంగళవారం మీడియా సమావేశంలో రక్షణ శాఖ మంత్రి మాట్లాడారు. 'ఎర్రకోట కారు పేలుడు ఘటనపై దేశంలోని భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నాయి. దర్యాప్తు వివరాలు త్వరలోనే వెల్లడిస్తాము. నా దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా.. ఎట్టి పరిస్థితుల్లోనూ పేలుడుకు బాధ్యులను వదిలిపెట్టం. నిందితులను కఠినంగా శిక్షిస్తాం. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది' అని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీతో సహా పలు ఏజెన్సీలు దర్యాప్తులో భాగం కానున్నాయి. దిల్లీ పేలుడు ఘటనపై దేశంలోని దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయని.. త్వరలో ప్రమాదానికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. దాడికి కారణమైనవారిని వదిలిపెట్టమని.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఇదిలా ఉంటే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మంగళవారం కీలక సమావేశం జరుగుతోంది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఈ భేటీ ప్రారంభమైంది. హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, జాతీయ దర్యాప్తు సంస్థ డైరెక్టర్ జనరల్, ఢిల్లీ పోలీస్ కమిషనర్, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ డీజీపీ, కేంద్ర పాలిత ప్రాంతం ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఢిల్లీ పేలుడిపై ప్రాథమికంగా అందిన సమాచారం, ఉగ్ర సంస్థల ప్రమేయం, భారీ కుట్రపై సమీక్షిస్తున్నారు.

# పావు కేజీ బంగారం గెలుచుకొన్న భారతీయుడు

**దుబాయ్ :** కూతురి రూపంలో ఓ వ్యక్తిని అదృష్టం వరించింది. దుబాయ్‌లో భారత సంతతికి చెందిన వ్యక్తి 250 గ్రాముల 24 క్యారెట్ల బంగారాన్ని గెలుచుకున్నాడు. ఇదే వ్యక్తి అంతకుముందు.. ఒక్క అంకె తేడాతో 15 మిలియన్ దిరమ్‌ల జాక్‌పాట్‌ను మిస్ అయ్యారు. స్టోర్ మేనేజర్‌గా పని చేస్తున్న మంజునాథ్ హరోహల్లి బెంగళూరుకు చెందిన వ్యక్తి. గత రెండు దశాబ్దాలుగా భార్యా, ఇద్దరు పిల్లలతో దుబాయ్‌లో నివసిస్తున్నారు. స్నేహితుల సూచన మేరకు దాదాపు ఏడు సంవత్సరాల నుంచి బిగ్ టికెట్ ఎంట్రీలను కొనుగోలు చేస్తూ వచ్చారు. అయినా, అతడిని అదృష్టం వరించలేదు. ఒకసారి ఒక్క సంఖ్య తేడాతో 15 మిలియన్ దిరమ్‌ల జాక్‌పాట్‌ను మిస్ చేసుకున్నారు. అయినా.. ఎక్కడా నిరాశపడలేదు. ఈ క్రమంలోనే తన కూతురితో ఓ టికెట్‌ను కొనుగోలు చేయించారు. దీంతో అతడిని అదృష్టం వరించింది. పావుకిలో 24 క్యారెట్ల బంగారాన్ని గెలుపొందారు. దీనిపై మంజునాథ్ మాట్లాడుతూ.. 'ఇది నేను నమ్మలేకపోతున్నాను. మా కుటుంబం మొత్తం చాలా సంతోషంగా ఉంది. నా కూతురి కోసం బహుమతి తీసుకుంటాను. ఆమె నా అదృష్టం' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం ఇంతటితో ఆపనన్నారు. మరిన్ని బిగ్ టికెట్ డ్రాల్లో పాల్గొంటానని వెల్లడించారు.

# పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరం

- ఆత్మాహుతి బాంబర్‌గా ఉమర్ గుర్తింపు
- టెర్రరిస్ట్ గ్రూపులో పుల్వామాకు చెందిన వైద్యుడు



**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన, దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఫరీదాబాద్ ఉగ్ర కుట్రతో సంబంధాలు ఉన్న డా.ఉమర్ మహ్మద్ ఈ పేలుడులో కీలక వ్యక్తి అని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. పుల్వామాకు చెందిన ఉమర్ 1989 ఫిబ్రవరిలో జన్మించాడు. అతడి తండ్రి జీహెచ్ నబీ భట్, తల్లి షమీమా బానో. ఉమర్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి.. దాదాపు 10 ఏళ్ల క్రితం ఉద్యోగం నుంచి వైదొలిగారు. శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉమర్ ఎంబీబీఎస్, ఎండీ పూర్తి చేశాడు. కొన్నాళ్లు.. జీఎంసీ అనంతనాగ్‌లో సీనియర్ రెసిడెంట్‌గా ఉన్నాడు. అనంతరం ఫరీదాబాద్ లోని అల్ ఫలాహ్ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. సోషల్ మీడియా వేదికగా తీవ్రవాద భావజాలానికి గురైన డాక్టర్లలో ఉమర్ కూడా ఒకడు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఉగ్రవాద ఆపరేషన్‌లో పలువురు డాక్టర్లను భద్రతాధికారులు అరెస్టు చేశారు. వారితో ఉమర్‌కు కూడా సంబంధాలు ఉన్నాయని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అరెస్టయిన డా.అదిల్‌కు ఉమర్ సన్నిహితుడు అని, గతంలో వీరిద్దరూ అనంత్‌నాగ్‌లో కలిసి పనిచేసినట్లు కనుగొన్నారు. వారి అరెస్టు నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్..ఈ పేలుడుకు పాల్పడినట్లు నిఘా వర్గాలు అనుమాని స్తున్నాయి. ఇక, తాజా పేలుడు నేపథ్యంలో ఉమర్ కుటుంబసభ్యులను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అతడి సోదరులు జహూర్, ఆషిక్ నబీలను కూడా అరెస్టు చేసి విచారిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం ఉమర్ తన తల్లికి ఫోన్ చేసి.. లైబ్రరీలో చదువుకోవడంలో బిజీగా ఉన్నందున తనకు ఫోన్ చేయొద్దని పేర్కొన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో తన ఫోన్‌ను కూడా స్విచ్ ఆఫ్ చేశాడు. పేలుడుకు కారణమైన కారులో ఓ వ్యక్తి శరీర భాగాలను అధికారులు గుర్తించారు. ఇవి ఉమర్‌వా, కావా అని తెలుసు కునేందుకు అతడి కుటుంసభ్యుల నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దిల్లీ పేలుడులో ఉమర్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. వారు తారిఖ్ అహ్మద్ మాలిక్, ఆమిర్ రషీద్, ఉమర్ రషీద్‌గా గుర్తించారు. ఈ క్రమంలో ఢిల్లీ పేలుళ్ల కేసులో ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న డా.ఉమర్ మహమ్మద్ ముఖచిత్రం బయటపడింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో పేలిన వైట్ హ్యుండాయ్ ఐ20కారు ఉమర్‌కు చెందినదిగా పోలీసులు తేల్చారు. ఈ దుర్ఘటనలో 12 మంది మరణించగా, 20 మంది క్షతగాత్రులయ్యారు. దీనిని ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న పోలీసులు.. అతడి ముఖాన్ని యాక్సెస్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి జమ్ము కశ్మీర్ అతడి తల్లి, సోదరులను దర్యాప్తు బృందం అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టింది. జమ్ము కశ్మీర్, హరియాణా పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో 'వైట్ కాలర్' టెర్రర్ మాడ్యూల్‌లో సోమవారం అరెస్టైన ఇద్దరు వైద్యులు అదిల్ అహ్మద్ రాథర్, ముజామ్మిల్ షకీల్‌లతో ఇతడికి సాన్నిహిత్యం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. కొన్ని రోజులుగా మాడ్యూల్‌లో ఉన్న ఆ ఇద్దరు కీలక సభ్యులను అరెస్ట్ చేసిన దర్యాప్తు బృందం.. వారి నుంచి సుమారు 2,900 కిలోల అనుమానిత పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుంది. విషయం తెలుసుకున్న ఉమర్.. ఫరీదాబాద్ నుంచి పరారయ్యాడు. అతడు భయాలోందనకు గురై ఇలా ఆత్మాహుతి బాంబుదాడికి పాల్పడినట్టు సమాచారం. ఈ దాడి చేసేందుకు ఉమర్, అతడి సన్నిహితులు అమ్మోనియం నైట్రేట్ ఇంధన ఆయిన్‌ను వినియోగించారు. కారులో డిటోనేటర్‌ను ఉంచి లాల్‌ఖిలా సమీపంలో రద్దీగా ఉండే ప్రదేశంలో ఈ ఉగ్రదాడికి పాల్పడ్డారు. ఎర్రకోట సమీపంలో పేలిన హ్యుండాయ్ ఐ20 వాహనం.. బాదర్‌పూర్ సరిహద్దు నుంజి ఢిల్లీలోకి ప్రవేశించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలలో నిక్షిప్తమయ్యాయి. ఆ కారును.. ఔటర్‌రింగ్ రోడ్ నుంచి మధ్యాహ్నం గం.3:19ల ప్రాంతంలో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పార్క్ చేశారు. ఆ తర్వాత మూడు గంటల అనంతరం సాయంత్రం గం.6:30లకు అక్కడి నుంచి బయల్దేరిందని అధికార వర్గాలు తెలిపాయి. అనుమానిత ఆత్మాహుతి దళ సభ్యుడు ఒక్క నిమిషం కూడా ఆ కారును వదిలివెళ్లలేదని పేర్కొన్నాయి. దాడిలో ఉపయోగించిన కారు అనేకసార్లు చేతులు మారిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తొలుత ఆ కారును గురుగ్రామ్‌కు చెందిన సల్మాన్ అనే వ్యక్తి 2025 మార్చిలో ఓఖ్లాలోని దేవేందర్‌కు అమ్మాడు. ఆ తర్వాత దేవేందర్ దానిని అంబాలా వాసికి విక్రయించాడు. ఆ వ్యక్తి నుంచి అమిర్‌కు, ఆపై తారిఖ్, ఉమర్‌లకు చేతులు మారి పుల్వామాకు చేరింది. అక్కడ అమిర్, తారిఖ్, రశీద్‌ల మధ్య సంబంధాలు బయటపడ్డాయి. ఈ క్రమంలో అమిర్, తారిఖ్‌లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు ఢిల్లీ పోలీసులు. ఫరీదాబాద్ నుంచి ఇటీవల అనేక మంది వైద్యులు అరెస్ట్ కాగా.. వారు ఉగ్రవాద దాడికి ప్లాన్ చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. వీరిలో అనంతనాగ్ ప్రభుత్వ వైద్య కళాశాల(జీఎంసీ) వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ ఒకడు. అతడు.. శ్రీనగర్‌లోని జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రసంస్థకు మద్దతుగా పోస్టర్లు వేస్తున్నట్లు సీసీటీవీ ఫుటేజీ ద్వారా తెలుసుకున్న పోలీసులు.. ఈనెల 6న ఉత్తర్ ప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో ఓ ఆసుపత్రిలో అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేయగా.. ముజామ్మిల్ షకీల్ అనే మరో వైద్యుడికి ఇందులో సంబంధం ఉన్నట్టు తేలింది. అతణ్ని ఈనెల 10న అరెస్ట్ చేశారు. షకీల్‌ను అరెస్ట్ చేసిన మాడ్యూల్లోనే ఓ మహిళా వైద్యురాలు షహీన్ షాదిద్‌ను అదుపులోకి తీస్కున్నారు. ఆ సమయంలో ఆమె కారులోంచి ఒక ఏకే-47 రైఫిల్, లైవ్ కార్ట్రిడ్జ్‌లను స్వాధీనం చేస్కున్నారు.

# ఎర్రకోట పేలుడుతో భద్రతా సంస్థల అప్రమత్తం

- రైల్వే, ఎయిర్‌పోర్టుల్లో భద్రత కట్టుదిట్టం
- క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీసులు



**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో బ్లాస్ట్ తర్వాత భద్రతా సంస్థలను అప్రమత్తం చేశారు. ఈ సంఘటన తర్వాత అన్ని సున్నితమైన ప్రాంతాల్లో అధికారులు నిఘా పెంచారు. ప్రధాన రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ టెర్మినల్స్ వద్ద ఢిల్లీ పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, కేంద్ర భద్రతా సంస్థలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. అదనపు సిబ్బందిని మోహరించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నారు. ప్రయాణికులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. రాజధానిలోని ప్రధాన రైల్వే స్టేషన్లు అయిన న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్, హజ్రత్ నిజాముద్దీన్ వద్ద అదనపు పోలీసు దళాలను మోహరించారు. ఏదైనా సంఘటన జరిగితే ఎదుర్కొనేందుకు భద్రతా సంస్థలన్నీ అప్రమత్తంగా ఉన్నాయి. కశ్మీర్ గేట్, సారాయ్ కాలే ఖాన్, ఆనంద్ విహార్ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్స్ వద్ద తనిఖీలను కఠినతరం చేశారు. పోలీసు బృందాలు నిరంతరం ప్రయాణికులను పర్యవేక్షిస్తూ వాహనాల తనిఖీని చేస్తున్నాయి. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే గుర్తించడానికి బస్ టెర్మినల్స్ ఎంట్రీ, ఎగ్జిట్ల వద్ద బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను మోహరించారు. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్ టెర్మినల్, హజ్రత్ నిజాముద్దీన్, సారాయ్ రోహిల్లాతో సహా అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఉత్తర రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హిమాన్షు శేఖర్ తెలిపారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, పీఆర్‌పీ అదనపు బృందాలను మోహరించినట్లు పేర్కొన్నారు. ప్లాట్‌ఫారమ్‌లు, స్టేషన్ ఆవరణ, ప్రవేశ ద్వారాలపై తనిఖీ కార్యకలాపాలు కొనసాగుతు న్నాయన్నారు. మెటల్ డిటెక్టర్లు, బ్యాగేజ్ స్కానర్లతో సోదాలు చేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లలో ఏదైనా అలసత్వాన్ని సహించబోమని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. అయితే, రైల్వేస్టేషన్‌కు వెళ్తున్న సమయంలో వెంట గుర్తింపు కార్డును తీసుకెళ్లాలని.. లేకపోతే ఇబ్బందులు పడే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

# విదేశీ విద్యార్థులను వద్దనుకోవడం లేదు

## డొనాల్డ్ ట్రంప్



**యూఎస్ :** విదేశీ విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వారు రావడం అమెరికాలోని వ్యాపారా లకు మంచిదేనని వ్యాఖ్యానించారు. దీనివల్ల దేశ ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ.. "ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించకూడదు. దానివల్ల మన విశ్వవిద్యాలయ, కళాశాల వ్యవస్థ నాశనం అవుతుంది. నేను అలా జరగనివ్వను. ఇతర దేశాలకు చెందిన విద్యార్థులు ఉండటం మంచిది. నేను ప్రపంచంతో కలిసి ఉండాలని అనుకుంటున్నాను" అని ట్రంప్ వెల్లడించారు. అమెరికాకు వచ్చేవారిని సగానికి తగ్గిస్తే.. అది కొంతమందికి సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. అయితే అమెరికాలో సగం కళాశాలలకు వ్యాపారం లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు. దేశీయ విద్యార్థులతో పోలిస్తే.. విదేశాల నుంచి వచ్చేవారు రెట్టింపు కంటే ఎక్కువ చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రస్తుతం మాట్లాడిన మాటలకు ఎలాంటి పొంతన లేదు. సోషల్ మీడియా వెట్టింగ్ సహా పలు కఠిన విధానాలతో ఎందరో విదేశీ విద్యార్థుల అమెరికా కలను గందరగోళంలో పడేస్తున్నారు. వీసా దరఖాస్తు దారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అన్నది అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని తమకున్న అన్ని అవకాశాలను ఉపయోగించుకొని అధికారులు నిశితంగా తనిఖీ చేస్తారు. దానినే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. ఈ ఏడాది మే చివరి వారం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీకి అవసరమైన సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనకు సన్నాహాలు చేస్తున్నామని, అందుకే వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో విదేశాంగ శాఖ వెల్లడించింది. తర్వాత కొన్నివారాలకు సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది.

# బిలియన్ డాలర్లు చెల్లించండి

## బీబీసీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ లేఖ


**యూఎస్ :** అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చడంతో బీబీసీ చిక్కుల్లో పడిన విషయం తెలిసిందే. దీనికి బాధ్యత వహిస్తూ ఇప్పటికే ఆ సంస్థకు చెందిన ఉన్నతాధికారులు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో తన ప్రసంగాన్ని మార్చినందుకుగాను పరిహారంగా బిలియన్ డాలర్లు చెల్లించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బీబీసీకి లేఖ రాశారు. సవరణ చేసిన డాక్యుమెంటరీని పూర్తిగా ఉపసంహరించుకోవాలని ట్రంప్ లాయర్ అలెజాండ్రో బ్రిటో బీబీసీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ వార్తలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వైరల్‌గా మారాయన్నారు. తప్పుడు ప్రచారాలు చేసి.. ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు బిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకు శుక్రవారం వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. ట్రంప్ న్యాయ బృందం నుంచి వచ్చిన లేఖను సమీక్షిస్తున్నట్లు బీబీసీ పేర్కొంది. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలను మార్చినందుకు ఇప్పటికే బహిరంగంగా క్షమాపణలు చెప్పింది.



# డాక్టర్ ఉమర్ సూత్రధారిగా గుర్తింపు

- పేలుడులో అమోనియం నైట్రేట్ వాడినట్లు అనుమానం
- ఎలా పేల్చాడన్న దానిపై ఆరా తీస్తున్న భద్రతా బలగాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటనకు చెందిన దర్యాప్తు కొనసాగుతున్నది. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ ఎలా ఆ కారును పేల్చి ఉంటాడని ఆరా తీస్తున్నారు. అయితే అమోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్‌ను వాడడం వల్లే భారీ స్థాయిలో పేలుడు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. హై ఇంటెన్సిటీ బ్లాస్ట్‌కు ఏఎన్ఎఫ్‌వోనే కారణం కావొచ్చు అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే పేలుడు ఘటన జరిగిన సమీపంలో అమోనియం నైట్రేట్ ఆనవాళ్లను ఫోరెన్సిక్ అధికారులు గుర్తించారు. ఫిదాయిన్ తరహాలో ఆత్మహుతి దాడికి పాల్పడ్డాడు. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌లో డాక్టర్ ఉమర్ పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆ సిటీలోని పలు ప్రదేశాల నుంచి సుమారు 2900 కేజీల ఆర్డీఎక్స్‌ను సోమవారం రికవరీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎర్రకోట్ సమీపంలో కారు పేలిన సమయంలో.. దాంట్లో ఉమర్ ఒక్కడే ఉన్నట్లు క్లారిటీ ఇచ్చారు. అమోనియం నైట్రేట్ చాలా శక్తివంతమైన పేలుడు పదార్థాం. దీన్ని సాధారణంగా పరిశ్రమ పేలుళ్లకు వినియోగిస్తుంటారు. గతంలో ఉగ్రవాదులు పలుమార్లు ఈ రసాయనాన్ని వాడారు. ఐఈడీల్లో దీన్ని వినియోగించినట్లు తెలుస్తున్నది. శక్తివంతమైన పేలుడు ధాటికి పలు మీటర్ల దూరంలో ఉన్న వాహనాల అద్దాలు కూడా పగిలిపోయాయి. చాలా దూరంలో ఉన్న బిల్డింగ్‌ల్లోనూ ఆ శబ్దం వినిపించింది. టెర్రర్ మాడ్యూల్‌తో లింకున్న ఇద్దరు డాక్టర్లను పట్టుకోవడంతో.. భయాందోళనకు గురైన డాక్టర్ ఉమర్ ఈ పేలుడుకు పాల్పడి ఉంటాడని అంచనా వేస్తున్నారు.



# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..

## 12మంది మృతి

**ఇస్లామాబాద్ :** పాకిస్థాన్‌లో మంగళవారం ఆత్మాహుతి దాడి చోటు చేసుకుంది. ఈ ఘటనలో 12 మంది మరణించగా, సుమారు 20 మంది గాయపడ్డారు. ఇస్లామాబాద్ జిల్లా కోర్టు సమీపంలో పార్క్ చేసిన కారులో పేలుడు సంభవించినట్లు అధికారులు పేర్కొన్నారు. కారులో గ్యాస్ సిలిండర్‌ను అమర్చి పేల్చివేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. ఇస్లామాబాద్ జిల్లా కోర్టు ప్రవేశద్వారానికి సమీపంలో మధ్యాహ్నం 12.30 గంటల ఈ పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. పేలుడు చాలా తీవ్రంగా ఉండటంతో పలు వాహనాలు దెబ్బతిన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మృతులు, క్షతగాత్రుల్లో ఎక్కువ మంది న్యాయవాదులు, కోర్టులో పనిచేస్తున్న సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాంబు దాడి జరిగిన వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించనట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని తనిఖీలు చేపట్టాయి. దాడికి సంబంధించి బాధ్యత వహిస్తూ ఏ ఉగ్ర సంస్థ ఇంతవరకు ప్రకటన చేయలేదు.

## నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు
# రూ.12.92 లక్షల కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇప్పటి వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.12.92 లక్షలుగా నమోదయ్యాయి. కార్పొరేట్ పన్ను వసూళ్లు పెరగడం, రీఫండ్‌లు తగ్గడంతో గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఇదే సమయంతో పోలిస్తే 7 శాతం పెరిగాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి నవంబర్ 10 మధ్య రీఫండ్ జారీలు 18 శాతం తగ్గి రూ.2.42 లక్షల కోట్లకు పరిమితమయ్యాయి. ఇదే కాలంలో కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.5.37 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే సమయానికి నమోదైన రూ.5.08 లక్షల కోట్లతో పోల్చితే కార్పొరేట్ పన్ను వసూళ్లు పెరిగాయి. ఇక వ్యక్తిగత పన్ను, హెచ్‌యూఎఫ్‌ల పన్ను వసూళ్లు రూ.7.19 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే సమయంలో ఈ మొత్తం రూ.6.62 లక్షల కోట్లుగా ఉంది. సెక్యూరిటీల లావాదేవీ పన్ను (ఎస్‌టీటీ) వసూళ్లు మాత్రం స్వల్పంగా తగ్గి రూ.35,682 కోట్లుగా నమోదయ్యాయని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.25.20 లక్షల కోట్లను ప్రభుత్వం ప్రత్యక్ష పన్ను వసూళ్ల లక్ష్యంగా నిర్ణయించుకుంది. గతేడాదితో పోల్చితే ఈ మొత్తం 12.7 శాతం ఎక్కువ. అలాగే ఎస్‌టీటీ వసూళ్ల లక్ష్యాన్ని రూ.78,000 కోట్లుగా నిర్ణయించింది.








## భారత్, దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్..
# టాస్ కోసం ప్రత్యేక నాణెం

భారత్, దక్షిణాఫ్రికా మధ్య నవంబర్ 14 నుంచి రెండు టెస్టుల సిరీస్ మొదలుకానుంది. తొలి మ్యాచ్ కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో, రెండో మ్యాచ్ నవంబర్ 22 నుంచి గువాహటిలో జరగనుంది. ఈ సిరీస్‌లో టాస్ కోసం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేక బంగారు నాణెంను తయారు చేయించింది. ఈ గోల్డ్ కాయిన్‌కు ఒక వైపు భారత జాతిపిత మహాత్మా గాంధీ, మరోవైపు జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నల్లజాతి సూరీడు, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా చిత్రం ముద్రించారు. శాంతి, స్వేచ్ఛ, అహింస మార్గంలో నడిచిన ఈ మహనీయుల గౌరవార్థం ఈ స్పెషల్ కాయిన్ రూపొందించారు. ఈ ప్రత్యేక నాణెంను సిరీస్‌లోని రెండు మ్యాచ్‌ల్లో టాస్ సందర్భంగా ఉపయోగించనున్నట్లు క్యాబ్ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ తెలిపారు. 2015 నుంచి ఇరుజట్ల మధ్య జరిగే టెస్టు సిరీస్‌ను మహాత్మా గాంధీ, నెల్సన్ మండేలా గౌరవార్థం ఫ్రీడమ్ ట్రోఫీగా పిలుస్తున్న సంగతి తెలిసిందే. ఆరేళ్ల తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. దీంతో మ్యాచ్‌పై అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. మొదటి మూడు రోజుల టికెట్లు దాదాపుగా అమ్ముడైనట్లు క్యాబ్ ట్రెజరర్ సంజయ్ దాస్ పేర్కొన్నారు. స్పిన్‌కు అనుకూలించే పిచ్‌ను తయారు చేయాలని టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ కోరలేదని క్యాబ్ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ వెల్లడించాడు. దీంతో ఇటు బ్యాటర్లకు, అటు బౌలర్లకు అనుకూలించేలా సమతూకపు పిచ్ ఉంటుందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. దిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం భారీ పేలుడు సంభవించడంతో ఈడెన్ గార్డెన్స్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆటగాళ్లు, ప్రేక్షకుల భద్రత కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



## దిల్లీ పేలుడు మృతులకు సంతాపం తెలిపిన గౌతమ్‌గంభీర్

దిల్లీలో ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. సుమారు 20 మంది గాయపడ్డారు. మృతులకు టీమ్‌ఇండియా కోచ్, ఈస్ట్ దిల్లీ మాజీ ఎంపీ గౌతమ్ గంభీర్ సంతాపం తెలిపాడు. సోషల్ మీడియా వేదికగా ఈ మేరకు పోస్ట్ పెట్టాడు. 'దిల్లీలో జరిగిన పేలుడు కారణంగా ప్రాణనష్టం సంభవించడం బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని గంభీర్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశాడు. గౌతమ్ గంభీర్ టీమ్‌ఇండియా కోచ్ పదవి చేపట్టడానికి ముందు 2019 నుంచి 2024 వరకు ఈస్ట్ దిల్లీ నుంచి ఎంపీగా కొనసాగారు.

### కోల్‌కతాలో భద్రత పెంపు

దక్షిణాఫ్రికా జట్టు ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తోంది. నవంబర్ 14న టీమ్‌ఇండియా, సఫారీల మధ్య కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్ మైదానం వేదికగా మొదటి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ప్రస్తుతం దిల్లీ పేలుడు నేపథ్యంలో పోలీసులు కోల్‌కతాలో ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. అలాగే భారత జట్టు, దక్షిణాఫ్రికా జట్టు ఆటగాళ్లకు భద్రత కట్టుదిట్టం చేశారు. వారు బస చేయనున్న హెూటళ్ల వద్ద కూడా పటిష్ఠ నిఘా ఏర్పాటుచేశారు. కోల్‌కతా పోలీస్ కమిషనర్ మనోజ్ వర్మ ఈరోజు (మంగళవారం) ఈడెన్ గార్డెన్స్‌ను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించే అవకాశముంది. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు, పోలీసులు భద్రత ఏర్పాట్ల విషయమై సమావేశం కానున్నారు.

## ముంబయి ఇండియన్స్
# రోహిత్‌ను వదులుకోదు

**సురేశ్ రైనా**



ఐపీఎల్ 2025కు సంబంధించిన ఆయా ఫ్రాంఛైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి నవంబర్ 15లోపు సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో క్రికెటర్ల రిటైన్‌పై పలు వదంతులు చక్కర్లు కొడుతున్నాయి. రోహిత్ శర్మను ముంబయి ఇండియన్స్ వదులుకుంటుంది అనే వార్త కూడా ఇలాగే వినిపిస్తోంది. దీనిపై చెన్నై సూపర్ కింగ్స్ జట్టు మాజీ సభ్యుడు సురేశ్ రైనా స్పందించాడు. 'ముంబయి ఇండియన్స్ కచ్చితంగా రోహిత్‌శర్మను రిటైన్ చేసుకుంటుంది. ఆ జట్టు కోసం అతడు ఎన్నో ట్రోఫీలు గెలిచాడు. అయితే దీపక్ చాహర్‌ను వదులుకోవచ్చు లేదా రిటైన్ చేసుకోవచ్చు. ట్రెంట్ బౌల్ట్‌ను కూడా ముంబయి జట్టు రిటైన్ చేసుకోవాలి. అతడో అద్భుతమైన ప్లేయర్. వేలంలో ఆటగాళ్లను పొందకపో వచ్చు. కాబట్టి కచ్చితంగా నిలుపుకోవాలి' అని సురేశ్ రైనా ఓ స్పోర్ట్స్ ఛానల్‌తో అన్నాడు. రోహిత్ శర్మ.. కోల్‌కతా నైట్ రైడర్స్‌కు వెళ్లనున్నట్లు వస్తున్న వదంతులకు ముంబయి ఇండియన్స్ ముగింపు పలికింది. ఫ్రాంఛైజీతో స్టార్ ఓపెనర్ అనుబంధం కొనసాగుతుందని సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా అభిమానులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేసింది. 'రేపు సూర్యుడు మళ్లీ కచ్చితంగా ఉదయిస్తాడు. కానీ 'నైట్' ఉదయించడం కష్టం మాత్రమే కాదు, అసాధ్యం కూడా..' అని ముంబయి ఇండియన్స్, రోహిత్.. కోల్‌కతా 'నైట్' రైడర్స్‌కు వెళ్లడు అనే అర్థం వచ్చేలా ఆ పోస్ట్‌లో పేర్కొంది. హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ అప్పగించినప్పటి నుంచి రోహిత్ విషయమై నిరంతర ఊహాగానాలు వస్తున్నాయి. అయినప్పటికీ రోహిత్ మరో సీజన్ కోసం తమ జట్టులో కీలకపాత్ర పోషిస్తాడని ముంబయి ఇండియన్స్ తెలిపింది.

# అరుణ్ జైట్లీ స్టేడియంలో భద్రత కట్టుదిట్టం



దిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 20 మందికి గాయాలయ్యాయి. పేలుడు సంభవించిన ప్రాంతం అరుణ్ జైట్లీ మైదానానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో మైదానం చుట్టుపక్కల భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రస్తుతం ఈ గ్రౌండ్‌లో రంజీ ట్రోఫీలో భాగంగా దిల్లీ, జమ్మూకశ్మీర్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది. 'దిల్లీ, జమ్మూకశ్మీర్ జట్ల మధ్య రంజీ ట్రోఫీలో భాగంగా మ్యాచ్ నాలుగో రోజు జరగాల్సిఉంది. ఈ నేపథ్యంలో అరుణ్ జైట్లీ స్టేడియం చుట్టుపక్కల భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎప్పటికప్పుడు పోలీసు అధికారులతో టచ్‌లో ఉన్నాం. స్టేడియం పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతను కల్పించమని వారికి విజ్ఞప్తి చేశాం' అని దిల్లీ, డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) కార్యదర్శి అశోక్ శర్మ ఓ న్యూస్ ఏజెన్సీకి వివరించారు. ఫోర్త్ ఇన్నింగ్స్‌లో 179 విజయ లక్ష్యంతో జమ్మూకశ్మీర్ జట్టు బరిలోకి దిగింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే ఆ టీమ్ ఇంకా 124 పరుగులు చేయాల్సి ఉంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి జమ్మూకశ్మీర్ జట్టు 2 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది. కమ్రాన్ ఇక్బాల్ (32), వన్షాజ్ శర్మ (0) క్రీజులో ఉన్నారు.

## ధ్రువ్‌జురెల్ అద్భుతంగా
# ఆడుతున్నాడు : సౌరభ్ గంగూలీ



యువ క్రికెటర్ ధ్రువ్‌జురెల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని టీమ్‌ఇండియా దిగ్గజం సౌరభ్ గంగూలీ అన్నాడు. దక్షిణాఫ్రికా ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉంది. ఇందులోభాగంగా కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా నవంబర్ 14న మొదటి టెస్ట్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు ధ్రువ్ జురెల్ అద్భుతమైన ఫామ్‌లోకి వచ్చాడు. దక్షిణాఫ్రికా ఏతో, భారత్ ఏ తలపడిన రెండో అనధికారిక టెస్ట్‌మ్యాచ్‌లో అతడు తన సత్తా చాటాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ (132, 127) సెంచరీలు సాధించాడు. అంతకుముందు వెస్టిండీస్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో తన తొలి సెంచరీని (125) నమోదు చేశాడు. మామూలుగా ధ్రువ్‌జురెల్‌ను సెలక్టర్లు వికెట్‌కీపర్ రిషభ్‌పంత్‌కు బ్యాకప్‌గా ఎంపిక చేస్తారు. కానీ సౌరభ్ గంగూలీ మాత్రం పంత్‌తోపాటు, రిషభ్‌పంత్‌కు కూడా తుది జట్టులో అవకాశం కల్పించాలని సూచిస్తున్నాడు. అలాగే అతన్ని మూడో స్థానంలో ఆడించాలంటున్నాడు. 'ధ్రువ్ జురెల్ అద్భుతంగా ఆడుతున్నాడు. రిషభ్ తిరిగి జట్టులోకి వచ్చాడు. సెలక్టర్లు ఏం ఆలోచిస్తున్నారో నాకు తెలియదు. శుభ్‌మన్‌గిల్ నాలుగో, రిషభ్ పంత్ అయిదో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తారు. కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా కూడా ఉన్నారు. జట్టులో ధ్రువ్‌జురెల్ స్థానం గురించి నాకు తెలియదు. వారు ఫామ్‌లో ఉన్న జురెల్‌ను మూడో స్థానంలో ఆడిస్తారో లేదా.. సాయి సుదర్శన్‌కు అవకాశమిస్తారో చూడాలి' అని సౌరభ్ గంగూలీ అన్నాడు. అలాగే దక్షిణాఫ్రికా, టీమ్‌ఇండియా పోరు గురించి తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. 'దక్షిణాఫ్రికా జట్టు పాకిస్థాన్‌లో చక్కగా ఆడింది. కానీ భారత్‌లో భారత్‌తో తలపడాలంటే అంత తేలిక కాదు. వారు టీమ్‌ఇండియాతో పోటీపడాలంటే చాలా చెమటోడ్చాల్సి వస్తుంది' అని సౌరభ్ గంగూలీ విశ్లేషించాడు.




## బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీలోకి అదానీ..
# దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్

గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్ రంగంలోకి ప్రవేశించింది. కంపెనీ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా ఈ ముందడుగు వేసింది. 3530 మెగావాట్ అవర్ సామర్థ్యంతో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ 2026 మార్చి నాటికి అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా 700కు పైగా బీఈఎస్-ఎస్ కంటెయినర్లు ఏర్పాటు చేస్తున్నారు. దేశంలోనే ఒకే చోట ఏర్పాటవుతున్న అతిపెద్ద ఇంధన స్టోరేజీ ప్రాజెక్ట్ ఇదే కావడం గమనార్హం. ప్రపంచంలోని అతిపెద్ద ప్రాజెక్టుల్లో ఇదీ ఒకటి. పునరుత్పాదక ఇంధనానికి ఎనర్జీ స్టోరేజీ అనేది మూలస్తంభం లాంటిదని అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇదో చరిత్రాత్మక ప్రాజెక్ట్‌గా అభివర్ణించారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశ ఇంధన రంగంలో స్వావలంబన, సుస్థిరతకు తమ గ్రూప్ మద్దతు ఇస్తోందని పేర్కొన్నారు. దీనివల్ల నమ్మకమైన, స్వచ్ఛమైన, అందుబాటు ధరలో విద్యుత్ లభిస్తుందని తెలిపారు. దేశ ఇంధన భద్రతకు, 24 గంటలూ కర్బన ఉద్గారాల్లేని స్వచ్ఛమైన ఇంధనాన్ని అందించడం ఈ ప్రాజెక్ట్ ఉద్దేశమని కంపెనీ తన ప్రకటనలో పేర్కొంది. పీక్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో ఈ ప్రాజెక్ట్ కీలక భూమిక పోషించనుందని తెలిపింది. సరఫరా వృథాను తగ్గించడం, సూర్యుడు అందుబాటులో లేని సమయంలోనూ గ్రిడ్‌పై ఒత్తిడి పడకుండా ఇంధన సామర్థ్యాన్ని పెంచడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశమని పేర్కొంది. లిథియం ఐయాన్ బ్యాటరీ టెక్నాలజీ, అత్యాధునిక ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో కూడిన ఈ ప్లాంట్‌ను గుజరాత్‌లోని ఖవ్డాలో కంపెనీ ఏర్పాటు చేస్తోంది. 2026 నాటికి అందుబాటులోకి తెచ్చేందుకు శరవేగంగా పనులు జరుగుతున్నాయి. 2027 మార్చి నాటికి మరో 15 గిగావాట్ అవర్‌ను కెపాసిటీని పెంచేందుకు అదానీ గ్రూప్ సన్నాహాలు చేస్తోంది. ఐదేళ్లలో 50 సామర్థ్యాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.



# నష్టాల నుంచి లాభాల్లోకి..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. తర్వాత కోలుకున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో సానుకూల సంకేతాలుతో పాటు ఐటీ, ఆటో, మెటల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతులో సూచీలు రాణించాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 25,700 స్థాయికి చేరువైంది. సెన్సెక్స్ ఉదయం 83,671.52 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,535.35) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,124.03 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత పుంజుకొన్న సూచీ.. 83,936.47 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 335.97 పాయింట్లు లాభంతో 83,871.32 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 120.60 పాయింట్ల లాభంతో 25,694.95కి చేరింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.57గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటెర్నల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్ సర్వీసెస్, టీఎంపీవీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4142 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## కొత్త ఏడాదిలో గూగుల్ కొత్త ఫీచర్..
### బ్యాటరీని తినేసే యాప్‌లకు ఇక చెక్

స్మార్ట్‌ఫోన్ అనగానే చాలామంది మొదట ప్రాధాన్యం ఇచ్చేది బ్యాటరీకే. రోజంతా వాడుకునేందుకు, ప్రయాణాల్లో ఇబ్బంది ఎదుర్కోకుండా ఉండేందుకు చాలా మంది అందుకు అనుగుణంగా సెట్టింగ్స్‌లో మార్పు చేసుకుంటూ ఉంటారు. ఎన్ని చేసినా కొన్ని యాప్స్ మన బ్యాటరీని తినేస్తుంటాయి. ఈ సమస్యకు చెక్‌పెట్టేందుకే ఇప్పుడు గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫోన్ బ్యాటరీని తినేసే యాప్‌లకు వచ్చే ఏడాది నుంచి చెక్ పెట్టనుంది. బ్యాటరీ డ్రెయిన్ చేసే యాప్‌లకు సంబంధించి గూగుల్ ఇకపై ప్లే స్టోర్‌లో ప్రత్యేక హెచ్చరికలు చూపనుంది. ఈ ఫీచర్‌ను గూగుల్ ఇప్పటికే శాంసంగ్‌తో కలిసి పరీక్షించింది. 2026 మార్చి 1 నుంచి అమల్లోకి తీసుకురానుంది. బ్యాటరీని ఎక్కువగా ప్రభావితం చేసే యాప్‌లను డౌన్‌లోడ్, అప్‌డేట్ చేసేముందు యూజర్లను హెచ్చరిస్తుంది. యాప్‌ల వినియోగం బ్యాటరీని ఎలా ప్రభావితం చేస్తోందనే దానిపై కొన్ని నెలల పాటు టెస్టులు జరిపింది.

### ఎలా పని చేస్తుందంటే..?

నిత్యం మనం చాలా యాప్‌లను వాడుతుంటాం. వాటిలో కొన్ని బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతూ బ్యాటరీని తినేస్తాయి. అటువంటి యాప్స్‌కు సంబంధించి తొలుత డెవలర్లను అలర్ట్ చేస్తుంది. ఒకవేళ వారు దాన్ని ఫిక్స్ చేయకపోతే గూగుల్ ఆ యాప్‌లకు ప్లేస్టోర్‌లో కనీస ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పాటు.. యూజర్లు డౌన్‌లోడ్ చేసుకునేముందు హెచ్చరిస్తుంది. ఒక యాప్ 24 గంటల్లో రెండు గంటలకు మించి బ్యాక్‌గ్రౌండ్లో రన్ అయితే, దాన్ని బ్యాటరీ తినేసే యాప్‌గా గుర్తిస్తారు. ఆడియో ప్లే చేయడం, ఫైల్ ట్రాన్స్‌ఫర్‌ల వంటి వాటికి మాత్రం మినహాయింపు ఉంటుంది.

www.rajamudranews.com
రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

# సినిమా ప్రమోషన్‌లో రాజమౌళి స్టైలే వేరు



సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడం ఓ ఆర్ట్. అది బాగా తెలిసిన వ్యక్తి రాజమౌళి. ఆయన పబ్లిసిటీ స్ట్రాటజీనే వేరు. ఆయన క్రియేటివ్ ఆలోచనలతో ఆ రీచ్ ఎక్కడికో వెళ్లిపోతుంది. అయితే పబ్లిసిటీలో కూడా రెగ్యులర్‌గా కాకుండా ఆయన కొత్త ఒరవడి తీసుకొస్తారాయన. ప్రస్తుతం మహేష్ బాబుతో చేస్తున్న ఎస్‌-ఎస్‌ఎంబీ29 విషయంలో ఆయన థాట్స్ అన్ని భిన్నంగా ఉ న్నాయి. మమూలుగా స్టార్ హీరోల సినిమాలంటే ఎంటైర్ మీడియా అక్కడే ఉంటుంది. ఆయా ఈవెంట్‌లను ఛానళ్లు అన్ని ప్రమోట్ చేస్తాయి. కానీ 15న జరగబోయే గ్లోబ్‌ట్రోట్ ఈవెంట్‌ను జక్కన్న ఎక్స్‌క్లూజివ్‌గా జియో, హాట్‌స్టార్‌కి ఇచ్చేశారు. అలాగే ఈ సినిమా అప్డేట్స్ విషయంలో కూడా కొత్త ఎత్తుగడను ఫాలో అవుతున్నారు. ముందు నుంచీ కూడా ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకుండానే సినిమాకు విపరీతంగా హైప్ తీసుకొచ్చిన రాజమౌళి.. ఇప్పుడు ఏ అప్‌డేట్ లేకుండానే డైరెక్ట్‌గా కంటెంట్ మీడియాకు వదిలేస్తున్నారు. ఇందులో విలన్‌గా నటిస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ అందుకు ఉ దాహరణ. ఆ లుక్ వచ్చేవరకు అది వస్తుందన్న సమాచారం కూడా లేదు. సోమవారం సంచారి అనే పాటను విడుదల చేశారు. దీనిపై కూడా ముందస్తు సమాచారం ఏమీ లేదు. డైరెక్ట్ రిలీజ్ చేసేశారు. ఆ పాట వస్తుందని సినిమా సర్కిల్స్‌లోనే చాలా మందికి తెలీదు. ముందుగా పాట యాపిల్ మ్యూజిక్‌లో స్ట్రీమ్ అయింది, తర్వాత యూట్యూబ్‌లో దర్శనమిచ్చింది. కాకపోతే రిలీజ్ అయిన తర్వాత రావాల్సిన రీచ్ ఇప్పటికే వచ్చేసింది. మామూలుగా ఇలాంటి పాట వస్తుందంటే ఫస్ట్ సింగిల్ వస్తుందని, లేదా ఇంకేదో అప్‌డేట్ ఇస్తామని పోస్టర్ రూపంలో ముందుగా సమాచారం ఇస్తారు. ఏ సమయానికి వస్తుందో సమయం కూడా చెబుతారు. ఈ మధ్యన భారీ బ్జడెట్ చిత్రాలన్నీ చేసే పని ఇదే. కానీ రాజమౌళి తీరు చూస్తుంటే ఆ పాత పద్ధతికి స్వస్తి చెప్పినట్లు అర్ధమవుతుంది. ఈ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి కొత్త పద్ధతి ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది.



## బరువు తగ్గేందుకు ఇంజెక్షన్లు వాడుతున్నారా?

సినిమాల్లోని పాత్రల కోసం నటులు ఒక్కోసారి బరువు పెరగాల్సి వస్తుంది. మ-రోసారి వెయిట్‌లాస్ కావాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఆయా తారలపై రూమర్స్ వస్తుంటాయి. ప్రముఖ నటి తమన్నా పరిస్థితీ ఇదే. కానీ, వ్యక్తిగతంగా ఆమెపై వదంతులు వచ్చాయి. బరువు తగ్గేందుకు ఒజెంపిక్ లాంటి ఇంజెక్షన్లు వాడుతున్నారంటూ నెట్టింట చర్చ జరిగింది. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఆ ప్రస్తావన రాగా తమన్నా స్పందించారు. "15 ఏళ్ల వయసు నుంచే నేను నటిస్తున్నా. కెమెరాతోనే నా ప్రయాణం సాగుతోంది. నేను దాచడానికి ఏం లేదు. టీనేజీలో స్లిమ్‌గా ఉన్నా. ఇప్పుడూ అలాగే ఉన్నాననుకుంటున్నా. నాకు నేను కొత్తగా కనిపించడం లేదు. సాధారణంగా.. మహిళల్లో ప్రతి ఐదేళ్లకు మార్పులు చోటుచేసుకుంటుంటాయి. కనుక ఎప్పుడూ ఒకే శరీరాకృతితో కనిపించలేం" అంటూ రూమర్స్‌కు చెక్ పెట్టారు.

# 12ఏ రైల్వే కాలనీ : 41 రోజుల్లో షూటింగ్ పూర్తి..

## అల్లరి నరేశ్ కెరీర్‌లో ఫస్ట్ టైమ్..

**హైదరాబాద్:** '12ఎ రైల్వే కాలనీ'లాంటి సస్పెన్స్ థ్రిల్లర్ చేయడం ఇదే తొలిసారని కథానాయకుడు అల్లరి నరేశ్ అన్నారు. ఆయన కీలక పాత్రలో నాని కాసరగడ్డ రూపొందించిన చిత్రమిది. శ్రీనివాస చిట్టూరి నిర్మాత. కామాక్షి భాస్కర్ల కథానాయిక. సాయి కుమార్, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. 'పొలిమేర' సిరీస్ చిత్రాలతో మెప్పించిన దర్శకుడు అనిల్ విశ్వనాథ్ దీనికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందిస్తూనే.. షోరన్నర్‌గా వ్యవహరించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్ ట్రైలర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లరి నరేశ్ మాట్లాడారు. "నా సామిరంగ' తర్వాత నిర్మాత శ్రీనివాస చిట్టూరి వచ్చి 'మంచి కథ ఉంటే సినిమా చేద్దామ'ని అన్నారు. అలా ఆరేడు నెలల పాటు చాలా కథలు విన్నాం. అనిల్ విశ్వనాథ్ చెప్పిన కథ నాకు నచ్చింది. ఇప్పటివరకూ చాలా కామెడీ మూవీస్ చేశా. "ఈ సినిమా కోసం పనిచేసిన వారందరూ వేర్వేరు ప్రొఫెషనల్స్ అయినా, సినిమాపై ప్యాషన్‌తో చేశారు. సినిమాటోగ్రాఫర్ రమేశ్ కేవలం 41 రోజుల్లో మూవీ షూటింగ్ పూర్తి చేశారు. ఎక్కువ భాగం ఒక ఇంట్లో షూట్ చేశాం. ఒక గదిలో ఒక సన్నివేశం తీస్తుంటే, మరో గదిలో ఇంకో సీన్‌కు సంబంధించినవి రెడీ చేసేవారు. మేము కేవలం డ్రెస్ మార్చుకుని వచ్చేసేవాళ్లం. నా కెరీర్ బెస్ట్ సాంగ్స్ ఇచ్చిన మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో. 'వయ్యారి బ్లాక్ బెర్రీ ఫోనులే', 'బాబు ఓ రాంబాబు' పాటలు ఎవర్‌గ్రీన్. ఈ సినిమాలో ఎవరు విలన్ అనేది చివరి వరకూ ప్రేక్షకులకు కనిపెట్టలేరు. ఈ మూవీ కచ్చితంగా అందరినీ అలరిస్తుంది" అని అల్లరి నరేశ్ అన్నారు.



# పెద్దిలో రహ్మాన్‌తో జానీ మాస్టర్

## ఫోటో చూసి మండిపడుతున్న నెటిజన్లు



ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఇటీవల ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్‌తో కలిసి ఒక ఫోటో దిగిన విషయం తెలిసిందే. ఈ ఫోటోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు జానీ. రామ్ చరణ్ నటిస్తున్న పెద్ది సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ ఘటన జరిగింది. అయితే జానీ ఈ ఫోటోను పంచుకున్న వెంటనే కొంతమంది నెటిజన్లు లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తితో కలిసి ఫోటో దిగడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ రెహమాన్‌ని తప్పుబట్టడమే కాకుండా జానీ మాస్టర్‌పై విమర్శలు గుప్పించారు. దీనికి సంబంధించిన వివాదం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే జానీ మాస్టర్ వివాదం విషయం రెహమాన్‌కి తెలియదని అందుకే అతనితో కలిసి దిగి ఉంటాడని పలువురు ఆరోపిస్తున్నారు. సింగర్ చిన్మయ్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. రెహమాన్ సర్‌కి ఈ వివాదం గురించి తెలియదు. తెలిసి ఉంటే అతడితో కలిసి దిగి ఉండకపోవచ్చంటూ చిన్మయి తెలిపింది. మరోవైపు లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తిని మళ్లీ సినిమాల్లోకి ఎలా తీసుకున్నారంటూ చిత్రబృందం ప్రశ్నిస్తున్నారు నెటిజన్లు.

# రష్మిక మూవీ గర్ల్‌ఫ్రెండ్ సక్సెస్ మీట్

## ముఖ్యఅతిథిగా విజయ్ దేవరకొండ

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ చిత్రం ది గర్ల్ ఫ్రెండ్ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. వీకెండ్‌తో కాకుండా వీక్ డేస్‌లో కూడా ఈ చిత్రానికి హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం నవంబర్ 12న సక్సెస్ మిీట్ నిర్వహించబోతుంది. ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా స్టార్ నటుడు విజయ్ దేవరకొండ రాబోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ వేడుక మరింత గ్రాండ్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఎంగేజ్‌మెంట్ తర్వాత రష్మిక, విజయ్ ఒకేసారి వేదిక మీద కనిపించబోతుండటంతో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గర్ల్ ఫ్రెండ్ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని చూసి ఇష్టపడతాడు. భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్ధమవుతూ వస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.






# డింపుల్ హయతికి కలసి వచ్చేనా ?



సునీల్ కుమార్ రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న గల్ఫ్‌మూవీతో నాయికగా తెరంగేట్రమ్ చేసిన డింపుల్ హయతీ ఈ మధ్య కాలంలో తన నటనకంటే వివాదాస్పద అంశాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచింది. 2023లో ఓ పోలీస్ ఆఫీసర్ తో తగవు పడిన విషయంలోనూ, కొద్ది నెలల క్రితం ఇంటి పనమ్మాయి ఇచ్చిన ఫిర్యాదుతోనూ డింపుల్ హయతీ, ఆమె భర్త విక్టర్ డేవిడ్ మీడియాలో కెక్కారు. తెలుగులో రెండేళ్ళ క్రితం గోపీచంద్ రామబాణంసినిమాలో చివరిగా నటించిన డింపుల్ హయతీకి ఆ తర్వాత మరే సినిమాలోనూ ఛాన్స్ దక్కలేదు. అయితే తాజాగా మాస్ మహరాజా రవితేజ నటిస్తున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి లో ఆమె హీరోయిన్ గా నటిస్తోంది. డింపుల్ హయతీతో పాటు ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ మరో హీరోయిన్. విశేషం ఏమంటే ఆషికా రంగనాథ్... రవితేజ సరసన నటించడం ఇదే మొదటిసారి కానీ డింపుల్ హయతీ గతంలో రవితేజతో ఖిలాడీ (ఐఠత్గి÷జీటతి) మూవీలో నటించింది. ఆ సినిమాలో తన గ్లామర్ తో, డాన్స్ తో డింపుల్ ఆడియెన్స్ ను మెప్పించినా... సినిమా మాత్రం కమర్షియల్ గా సక్సెస్ కాలేదు.

# ఫిక్షనల్ క్రైమ్ డ్రామా కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ కాంత. సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. రానా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది దుల్కర్ సల్మాన్ టీం. కాంతను ముందుగా లక్కీభాస్కర్‌తోపాటు షూట్ చేయాలనుకున్నాం. ఫస్ట్ లుక్ టెస్ట్ పూర్తి చేసినప్పుడు ఇద్దరు డైరెక్టర్లు అక్కడే ఉన్నారు. ఇద్దరు డైరెక్టర్ల టీమ్స్ కూడా రెండు లుక్స్‌లో ఉన్న కామన్ థింగ్‌ను కనుగొనేందుకు ప్రయత్నించాయి. కాంతలో 80స్ పీరియాడిక్ లుక్‌లో మారిపోవాల్సి ఉంటుంది. మీరు ఈ రెండు లుక్స్ కూడా సరిపోల్చుకోవచ్చు. కాంతలో క్లీన్ షేవ్ లుక్‌లో కనిపించాల్సి రావడంతో అది సాధ్యం కాలేదు. కాంత ప్రొడక్షన్స్ పనుల్లో ఆలస్యం కూడా దీనికి ఒక కారణమంటూ చెప్పుకొచ్చాడు దుల్కర్ సల్మాన్. ఇండియన్ యాక్టర్, సినిమాటిక్ సింగర్‌గా పాపులర్ అయిన ఎంకే త్యాగరాజ భగవతార్ ప్రయాణం స్ఫూర్తిగా సాగే ఫిక్షనల్ క్రైం డ్రామా అని అన్నాడు దుల్కర్ సల్మాన్. అంతేకాదు కాంత సాధారణ పీరియాడిక్ డ్రామా కాదని.. మోడ్రన్ సినిమా చూసిన అనుభూతిని ఇస్తుందని చెప్పారు రానా, దుల్కర్ సల్మాన్. ఇప్పటికే కాంత మూవీ నుంచి చేసిన అమ్మాడివే సాంగ్, రేజ్ ఆఫ్ కాంత ట్రాక్ సినిమాలపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.




# ఆంధ్రాకింగ్ తాలూకా.. ప్రోమో సాంగ్ విడుదల

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా వస్తున్న ఆంధ్ర కింగ్ తాలూకా చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మూవీ నుంచి ఫస్ట్ డే ఫస్ట్ షో సాంగ్ ప్రోమోను చిత్ర బృందం మంగళవారం విడుదల చేసింది. దీనికి సంబంధించిన పూర్తి పాట ఈ బుధవారం విడుదల కాబోతుంది. రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ పి. మహేశ్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు.

Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com